
## వార్డెన్లు హాస్టల్ పిల్లలను తల్లిదండ్రుల్లా చూసుకోవాలి



అస్వస్థకు గురైన విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకుంటున్న మంత్రి 2లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 24, నవంబర్, 2022 16 పేజీలు


## జిల్లా పరిషత్‌లో చైర్మన్ కుటుంబ సభ్యుల

# ఆధిపత్యం





2 లో..

- జెడ్పీటీసీలకు తెలవకుండానే మండలాలకు నిధులు
- కమీషన్లకు కక్కుత్తి పడి పనులు అమ్ముకునేది ఎవరు?
- జిల్లా పరిషత్‌లో 80 లక్షల నిధులు ఏమైనాయి?
- చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం వైపు మొగ్గు చూపుతున్న అధికార పార్టీ సభ్యులు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:
మహబూబాబాద్ జిల్లా ప్రజా పరిషత్ పాలకమండలి ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు సుమారు మూడున్నర సంవత్సరాల కాలంలో జిల్లాపరిషత్‌కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు తన స్వంత మండలమైన బయ్యారం ప్రాంతానికి ఇప్పటి వరకు మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసుకోవడం జరిగిందని జెడ్పీటీసి సభ్యులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.

## కార్యదర్శులే

# కీలకం



2 లో..

- గ్రామ పంచాయతీల్లో ఆన్‌లైన్‌లో సేవలు
- ఆన్‌లైన్‌లో ధ్రువీకరణ పత్రాల జారీ
- అవకతవకలకు అడ్డుకట్ట
- ప్రజలకు పారదర్శకత సేవలకు పెద్దపీట
- కార్యదర్శులకు తప్పనున్న పనిభారం
- దరఖాస్తుదారులకు తొలగనున్న ఇబ్బందులు

వరంగల్, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల్లో ప్రజలకు పారదర్శకత సేవలందించేందుకు ప్రభుత్వం అడుగులు వేసింది. రోజుల పాటు ఆయా అవసరాల కోసం రోజుల తరబడి గ్రామ పంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకోచ్చింది.

## కేసిఆర్ అంటే కల్వకుంట్ల కమీషన్‌రావు

2 లో..



- తెలంగాణలో వైఎస్సార్ పాలన రావాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుతో 70 వేల కోట్ల కమీషన్
- భూపాలపల్లి నియోజక వర్గం కాదు...గండ్ర కాంప్లెక్స్
- భూపాలపల్లి బహిరంగ సభలో వైఎస్ షర్మిల

## విద్యార్థులు చదువుతోపాటు కళలలో ప్రావీణ్యం సంపాదించాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య 16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
విద్యార్థులు చదువుతోపాటు నటన, నృత్యాలు, సంగీతం మొదలైన కళలో ప్రావీణ్యం సంపాదించాలని అప్పుడే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు.

## విరిగిన రైలుపట్టా..
## తప్పిన పెనుప్రమాదం



16లో..

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు23 ప్రభాతవార్త :
జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో డౌన్‌కు వెళ్లే దారిలో రైలుపట్టా విరిగింది. బుధవారం ఉదయం డౌన్‌లో విధులు నిర్వహిస్తున్న కీ మెన్ శ్యామ్ విరిగిన రైలుపట్టాను గమనించి వెంటనే పై అధికారులకు సమాచారం అందించారు.

# వార్డెన్లు హాస్టల్ పిల్లలను తల్లిదండ్రుల్లా చూసుకోవాలి

విద్యార్థులకు మెరుగైన వైద్య సహాయం అందజేస్తాం

భోజనంకు ముందు విద్యార్థులతో అన్నపూర్ణ శ్లోకం చదివిన మంత్రి

ఫుడ్ పాయిజన్ సంఘటనలన పునరావృత్వం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం..

మిషన్ భగీరథ నీటితోనే వంట సామాగ్రిని కడగాలి

క్రీడా ప్రాంగణంలో నీడనిచ్చే చెట్లను పెంచాలి

విద్యార్థులకు స్కిన్ లెస్ చికెన్ పెట్టాలి

కొత్తగూడ నవంబర్ 23 ప్రభాతవార్త

హాస్టల్ వార్డెన్లు పిల్లలను తల్లిదండ్రుల్లా చూసుకోవాలని,పిల్లల పట్ల నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో మంత్రి సత్యవతి రాథోడ్, కలెక్టర్ ,శశాంక, ఐటీడీఏ పీవో అంకిత్, జిల్లా జడ్పీ చైర్మన్ బిందులు మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులను యోగక్షేమాలు అడిగి ఎలా జరిగిందని విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. స్కిన్ చికెన్‌తో ఫుడ్ పాయిజన్ అయిఉండవచ్చని, వెంటనే స్కిన్ లెస్ చికెన్ మాత్రమే విద్యార్థులకు పెట్టాలని,మిషన్ భగీరథ వాటర్‌తోనే వంట సామాగ్రిని కడగాలని వార్డెన్‌కు సూచించారు. అనంతరం వసతి గృహంలోని వంట గదులను, మరుగుదొడ్లను పరిశీలించారు. మంత్రి విద్యార్థులతో కలిసి భోజనంకు ముందు అన్నపూర్ణా శ్లోకం విద్యార్థుతో కలిసి చదివి మంత్రి తోపాటు కలెక్టర్, పీవోలు భోజనం చేశారు.ఫుడ్ పాయిజన్ సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని,విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు హెల్త్ క్యాంపు కొనసాగించాలని వైద్యాధికారులకు సూచించారు. ఉన్నత అధికారులతో విచారణ చేపట్టి సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.క్రీడా ప్రాంగణంలో నీడనిచ్చే మొక్కలు పెంచాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య కొరకు అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నదని అన్నారు. 3,332 పాఠశాలలో లక్ష పది వేలకు పైగా విద్యార్థులు విద్యసభ్యసిస్తున్నారని అన్నారు. 186 గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ఎవరు ఆందోళన చెందవద్దు అన్నారు.అస్వస్థతకు గురైన విద్యార్థులతో పాటు మిగితా విద్యార్థులు అందరికీ కూడా మెడికల్ చెక్ అప్ చేయవలసిందిగా ఆదేశించారు. గౌరవ సీఎం కేసీఆర్ విద్య,వైద్యానికి పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాడిన తరువాత సంక్షేమ గురుకుల పాఠశాలలను రెట్టింపు చేశామన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట జిల్లా కలెక్టర్ శశాంక,ఐటిడిఏ పీవో అంకిత్,డీఎస్పీ సదయ్య,డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య,డిఎం అండ్ హెచ్ఓ హరీష్ రాజు,ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ విజయ, ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి,తహశీల్దార్ నరేష్, ఎంపీడీఓ భారతి,ఏటిడివో భాస్కర్, గూడూరు ఎస్సై సతీష్,గంగారం ఎస్సై ఉపేందర్, ఏఈ రవి,పాఠశాల ఉపాధ్యాయులు, టీఆర్ఎస్ నాయకులు కొమ్మణబోయిన వేణు,నెహ్రూనాయక్ ఉన్నారు.





# కార్యదర్శులే కీలకం

(మొదటి పేజీ తరువాయి..)

పలు ప్రణాళికలు రూపొందించి, ఇదేవిధానాన్ని అన్ని గ్రామ పంచాయతీల్లో అమలు చేస్తోంది. అందులో భాగంగా పంచాయతీ కార్యదర్శుల చేతికి డిజిటల్ కీ అందిస్తోంది. దీంతో కార్యదర్శులకు పని భారం తగ్గడంతో పాటు దరఖాస్తుదారులకు సైతం ఇబ్బందులు తొలగనున్నది.గతంలో పలు రకాల ధ్రువీకరణ పత్రాల కోసం కార్యదర్శుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది.దరఖాస్తుదారుల కష్టాలను దూరం చేయాలనే ఉద్దేశ్యంతో కార్యదర్శులకే డిజిటల్ కీ బాధ్యతలను అప్పగించింది. 34 రకాల సేవలను ప్రజలకు అందించేందుకు కార్యదర్శులకు అధికారం కల్గించింది. అందులో భాగంగా గ్రామాల్లో ఎవరైనా మరణిస్తే మరణ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయడం,జనన ధ్రువీకరణ పత్రాలు ఉన్నత చదువుల కోసం, పాఠశాలల్లో ప్రవేశాల కోసం,ఉద్యోగులు ఇన్సూరెన్స్ కల్గినవారు, వ్యవసాయ ఇంటి నిర్మాణాలకు సంబంధించిన భూములు కల్గిన వారికి ఈ పత్రాలు అత్యవసరమయ్యాయి. అదేవిధంగా ఇంటి, నల్ల పన్ను,పారిశుధ్యం, గ్రామ సభల నిర్వహణ, హరితహారం, ఈజీఎస్ పనుల నమోదు పనులు చేపట్టేందుకు వీలుకల్పించింది.దీంతో కార్యదర్శులకు పని భారం తగ్గడంతో పాటు దరఖాస్తుదారులకు సయమంతో పాటు త్వరగతిన ధ్రువీకరణ పత్రాలు పొందడానికి సులభతరం అవుతుంది. అదేవిధంగా జనన,మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో కొన్ని చోట్ల అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉండగా, వాటిని నివారించేందుకు ఈ డిజిటల్ కీ ఎంతో కీలకంగా మారనున్నది. కొందరి కార్యదర్శులు సంతకాలు ఫోర్జరీకి గురిఅవుతుండగా, మరికొన్ని చోట్ల కార్యదర్శులే తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిన్నటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం డిజిటల్ కీ ద్వారా చెక్ పెట్టవచ్చేనే ఆలోచనతో అచరణలో పెట్టింది. దీంతో దరఖాస్తుదారులకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవడంతోనే కార్యదర్శులు కీ ద్వారా సంతకం చేయడంతో మీ సేవ కేంద్రాల ద్వారా ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు. ధ్రువీకరణ పత్రాలు పొందే సమయంలో సదరు దరఖాస్తుదారుని సెల్‌ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. అంతేకాకుండా దరఖాస్తు దారుడు ఏ ప్రాంతంలో ఉన్న అక్కడి నుంచి దరఖాస్తు చేసుకున్న ధ్రువీకరణ పత్రాలతో పాటు నల్ల,ఇంటి పన్ను చెల్లించే అవకాశం ఉంటుంది.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 15 వ ఆర్థిక సంవత్సర నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించే విధానంలో డిజిటల్ కీ ఎంతో దోహదపడుతుంది. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావివ్వకుండా సర్పంచ్‌లకు బిల్లులు మంజూరు చేయవచ్చు. ప్రజలకు పారదర్శకత సేవలతో పాటు,అక్రమాలకు అడ్డుకట్టు వేసేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది.

# జిల్లా పరిషత్‌లో చైర్మన్ కుటుంబ సభ్యుల ఆధిపత్యం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో మిగతా మండలాల జెడ్పీటీసీలకు ఇప్పటి వరకు 30 నుండి 50 లక్షల రూపాయల వరకు మాత్రమే ఇచ్చారని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి పనుల కోసం పోతే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా కనీస మర్యాద కూడా ఇవ్వడం లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిషత్ పాలకమండలి కొలువు తీరిన నాటి నుండి ఇప్పటివరకు 50 నుండి 80 లక్షల వరకు కార్యాలయ ఖర్చు కోసం వినియోగించారని పొంతన లేని సమాధానం చెప్పటం జరుగుతుందన్నారు. ఇందులో చైర్మన్ వాహనం రిపేరు, అద్దె ఇల్లు, వారికి కావల్సిన సౌకర్యాల కోసం 80 లక్షలు ఖర్చు అయినట్లు స్వయంగా కొంతమంది జెడ్పీటీసీలు గత రెండు రోజుల క్రితం జరిగిన సర్వసభ్య సమావేశానికి హాజరు కాకుండా బైకాట్ చేసిన సందర్భంలో చెప్పటం జరిగిందన్నారు. ఇందులో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు కుటుంబ సభ్యులు పరిపాలనలో కలగచేసుకొని ప్రభుత్వం నుండి మంజూరైన నిధులను కమీషన్ల పేరుతో దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా చైర్‌పర్సన్‌ను తోటి జెడ్పీటీసీలు ఏదైనా సమస్యను అడిగితే నాకేం తెలియదు మా చిన్నమ్మ అయిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్‌ను అడిగాలని ఇలాంటి పొంతన లేని మాటలు చెపుతూ జిల్లా పరిషత్ పరిపాలన చేస్తున్నారని తెలిపారు. పాలకమండలి ఏర్పడి మూడున్నర సంవత్సరాలైనా మా స్వంత మండలాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోయామని ఇలాంటి సమయంలో చైర్మన్ ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటేనని పలువురు జెడ్పీటీసీలు ఒక అభిప్రాయానికి రావడం జరిగిందన్నారు. ఇందులో ఓ ప్రజా ప్రతినిధి డ్రైవర్‌కు పది లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా సమస్యలపై అడిగితే కనీసం చైర్‌పర్సన్ మాట కూడా మాట్లాడరని ఆవేదన వ్యక్తం చేశారు.

### చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలనే ఆలోచన

మహబూబాబాద్ జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు చేస్తున్న అనేక తప్పిదాల వలన మూడున్నర సంవత్సరాల నుండి అన్ని బాధలు భరాయిస్తూ వచ్చామని జెడ్పీటీసీలు అన్నారు. ఇక ఇలాంటి అవమానాలు భరించలేమని ఇంకా సంవత్సరన్నర కాలం పాలకమండలి సమయం ఉందని ఇలాంటి సందర్భంలో చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉందని జెడ్పీటీసీలు సర్వసభ్య సమావేశాన్ని బైకాట్ చేసిన సమయంలో ఒకరికొకరు చర్చించుకున్నట్లు విశ్వసనీయంగా అందిన సమాచారం. అయితే అవిశ్వాసం పెట్టాలనే ఆలోచన జెడ్పీటీసీలలో ఇప్పుడు ఎందుకు వచ్చింది? దీని వెనుక బలమైన నాయకులు ఎవరున్నారు అనే దానిపై జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది.




# కేసీఆర్ అంటే కల్వకుంట్ల కమీషన్‌రావు



భూపాలపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

కేసీఆర్ అంటే కల్వకుంట్ల కమీషన్‌రావు అని, అత్యంత ప్రతిష్టాత్మకం అని చెప్పే కాళేశ్వరం ప్రాజెక్టులో 70 వేల కోట్లు కమీషన్ దండుకున్నారని వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల అన్నారు. ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో షర్మిల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. షర్మిల ప్రసంగంలో తెలంగాణ సీఎం కేసీఆర్ పాలన, భూపాలపల్లి ఎంఎల్‌ఏపై ఆరోపణల పర్వం కొనసాగించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిన తెలంగాణ సీఎం 70 వేల కోట్లను కమీషన్‌ల రూపంతో దండుకున్నారని ఆరోపించారు. కమీషన్‌ల ప్రాజెక్టు కనుకనే మూడు నెలలో నిర్మాణ పనులు ముగిసాయని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో బొందల గడ్డలుగా మార్చుతున్న ఓపెన్‌కాస్టులను రద్దుచేస్తామని ప్రకటించి సింగరేణి పరిశ్రమలో అండర్‌గ్రౌండ్ గనులను మూసివేసి ఓపెన్‌కాస్టులను చేపడుతున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థను సర్వనాశనం చేస్తూ కనీసం ఎన్నికలు సైతం నిర్వహించటం లేదని అన్నారు. సింగరేణిలో వైఎస్సార్ ఉన్నప్పుడు లక్షా 16 వేల మంది ఉద్యోగులు ఉండగా ఇప్పుడు 45 వేలకు కుదించారని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. సింగరేణి సిఎస్ఆర్ నిధులను కార్మికుల సంక్షేమం కోసం ఎందుకు ఖర్చు పెట్టడం లేదని ప్రశ్నించారు. సిఎస్ఆర్ నిధులను సిద్దిపేట, గజ్వేల్‌కి తరలిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ హయాంలో కాళేశ్వరం కట్టాలనే సదుద్దేశ్యంతో పూర్తి అయి ఉంటే 30 వేల ఎకరాలకు నీరు అందేదని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం కేసీఆర్ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టిన టిఆర్ఎస్ సర్కార్ ఒక్క ఎకరాకు నీరును విడుదల చేయటం లేదని, భూపాలపల్లి నియోజక వర్గంకు రెండు లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయటం లేదని అన్నారు. దేవాదుల డిజైన్ లోపబూయిష్టంగా ఉన్నందున డిజైన్ మార్చి రెండు లక్షల ఎకరాలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కమీషన్‌ల మూలంగా ముగిగి పోతే వైఎస్సార్ కట్టిన దేవాదుల చెక్కు చెదరకుండా ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ ఉద్యమకారుడు కాస్త కల్వకుంట్ల కమీషన్‌రావుగా మారాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీతో గెలిచిన భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి టిఆర్ఎస్‌కు అమ్ముడు పోయారని, నమ్మి ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని ఆరోపించారు. నియోజక వర్గంలో మంచినీటి కొరత, డ్రైనేజీ పనుల నిర్మాణం చేపట్టలేదని, భూపాలపల్లి నియోజక వర్గంను గండ్ర కాంప్లెక్స్‌గా మార్చారని, సొంత ఎస్టేట్‌లా చేసి కబ్జాల పాలన సాగిస్తున్నారని విమర్శించారు. సహజ వనరులు ఉన్న భూపాలపల్లి ప్రాంతంలో ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయటంలో ఎంఎల్ఏ విఫలం అయ్యారని అన్నారు. ఎంఎల్ఏ భార్య జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కొడుకు ఆయిల్ ఫాం కాంట్రాక్టర్ గండ్రను మరో మారు గెలిపిస్తే నో కమీషన్, నో కలెక్షన్ అన్నాడు. ఇప్పుడు నియోజక వర్గం అంతా దోపిడినే, భూపాలపల్లిని విజన్‌గా మార్చుతామని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అభివృద్ధికోసం పార్టీ మారుతున్నట్లు ప్రకటించి మైనింగ్, గ్రానైట్, ఇసుక మాఫీయా సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారంను అడ్డుపెట్టుకొని ఎంఎల్ఏ మూడు వేల కోట్లు వెనకేసుకున్నాడని, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. బంగారు తెలంగాణ కాస్త బీర్ల తెలంగాణగా మారిందని, గుడిబడి కన్నా మద్యం షాపులు ఎక్కువగా కనిపిస్తున్నాయని, నాలుగు లక్షల కోట్లు అప్పులు చేశాడని ఆరోపించారు. భూపాలపల్లి నియోజక వర్గంకు వైఎస్సార్ కేటిపిపి, దేవాదుల ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్‌పి కాలువలు, కాలేజిలు, పోడు భూములకు పట్టాలు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్, రాష్ట్ర నాయకులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం నిర్వహించిన పాదయాత్ర భూపాలపల్లి మండలంలో కొనసాగగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫారెస్టు సిబ్బంది నిరసన ర్యాలీ

*నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో గుట్టికోయల చేతిలో హత్యకు గురైనా అటవీశాఖాధికారి చలమల్ల శ్రీనివాసరావు హత్యకు నిరసనగా బుదవారం నర్సంపేటలో అటవీశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి వరంగల్ రోడ్డు అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఫ్ఆర్వో రమేష్‌లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హత్య
# అమానుష చర్య

### ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జి మల్లికార్జున్

*ములుగు, నవంబర్ 23, ప్రభాతవార్త :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ రేంజ్ పరిధిలో ప్లాంటేషన్‌లో గుత్తికోయలు పోడు చేస్తున్నారనే సమాచారంతో వెళ్లిన రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావును కొట్టిచంపి హత్య చేయడాన్ని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గజ్జి మల్లికార్జున్ రావు బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో ఉన్న రేంజర్‌ను గుత్తికోయలు వేటకొడవల్లతో దాడి చేసి హత్యచేశారని నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఫారెస్టు సంపదను కాపాడే అటవీశాఖ అధికారులపై దాడి చేసి హత్యచేయడం అమానుష చర్యని తెలిపారు. ఈ హత్య ఉదంతంలో వెనుక ఉండి ప్రోత్సహించిన వ్యక్తులను గుర్తించి వారిపై కూడా కేసు నమోదు చేసి శిక్షించాలని ఆయన కోరారు.

## రేషన్‌షాపును తనిఖీచేసిన
# జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*



సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ రేషన్‌షాపును జిల్లా కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య సందర్శించి వినియోగ దారులకు అందుతున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలని అన్నారు. రేషన్ దుకా ణంలో నిబంధనల ప్రకారం అన్నీ ఉన్నాయా అని తెలుసు కున్నారు. బయోమెట్రిక్ విధానం, ఐరిష్, మాస్టర్స్ స్టాక్ వివరాలను సంబంధిత డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల పౌరసేవల చార్ట్‌ను పరిశీలించారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బియనయం పంపణీ చేయాలన్నారు. తనిఖీలో కలెక్టర్ వెంట సివిల్‌సప్లయ్ అధికారిణి రోజారాణి, డీఎం సంధ్యారాణి, రేషన్‌షాపు డీలర్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదంలో భార్యా భర్తలపై దాడి

*నడికూడ,ప్రభాతవార్త:*

భూ వివాదంలో భార్యా భర్తలపై దాడి జరిగిన ఘటన నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన మహ్మద్ రంజాన్ తన భార్య షమీనా పై తన సోదరైడైన రజాక్(సింగరేణి ఎంప్లాయి)అతని కుమారుడు అజారుద్దిన్ వీరితో పాటు ఇంకొందరు దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే అసుపత్రికి తీసుకెళ్ళారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం రంజాన్ పొలంలో పని చేసుకుంటుండగా తన సోదరులు వచ్చి భూమి సమస్య ప్రస్తావన తీసకువచ్చి గొడవకు దిగగా భూమి కోర్టులో ఉందని చెప్పినప్పటికీ తన సోదరుడు అయిన రజాక్ అతని కుమారుడు అజారుద్దిన్‌తో పాటు ఇంకొందరు వీరిపై కర్రలతో తీవ్రంగా దాడి చేశారని ఈ ఘటనపై పరకాల పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరికృష్ణ తెలిపారు.

## చెరువులో పడి
# మత్స్యకార్మికుడు మృతి

*నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త*



ప్రమాధవశాత్తు చేపల వేటకు వెళ్లి మత్స్య కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలం లోని గోవిందాపూర్ చెరువులో బుదవారం చోటుచేసుకుంది. మృతుని భార్య, పోలీసుల కథనం ప్రకారం గోవిందా పురం గ్రామానికి చెందిన ముత్యాల రవి(40) మంగళవారం కులవృత్తిలో భాగంగా చేపల వేటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు సమీప చెరువు చుట్టుపక్కల వెతికారు. బుదవారం ఉదయం ఆ చెరువులోనే రవి మృతదేహం కనిపించడంతో మృతుడి భార్య రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నార్లాపురం రాజారాం పేర్కొన్నారు. రవి మృతితో కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయిందని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మత్స్యకార్మిక సంఘం గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## ద్విచక్రవాహనం ఆటో ఢీ

*జనగామ, నవంబరు23 ప్రభాతవార్త :*

ద్విచక్రవాహనం ఆటో ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన బుధవారం జనగామ జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. ఈసంఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట-జనగామ రోడ్డులో గల నెహ్రూపార్కు సెంటర్ వద్ద ఆటోను ద్విచక్రవాహనం ఢీకొనగా ఆటో బోల్తాపడి ఆటోలోని ఇద్దరికి, ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై ఆటోలోని ప్రయాణీకులను జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి ద్విచక్రవాహనదారుడుని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా ద్విచక్రవాహనదారుడు అతివేగంతో రావడమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## వరి ధానం రాశికి నిప్పంటిచారని ఫిర్యాదు

*నెల్లికుదురు,నవంబర్ 23,ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టించి పంటపండించుకుని తీరా మార్కెట్ తరలించాలని,పండించిన వరిధాన్యంను రాశిగా పోసుకుని ఇంటికి వచ్చాక



గుర్తు తెలియని వ్యక్తులు దాన్యం రాశికి నిప్పంటి తనను నష్టపరుచారని మండల కేంద్రానికి చెందిన రైతు అవిరేండ్ల రామచంద్రు స్థానిక పోలీస్ స్టేషన్లో,వ్యవసాయ మండల అధికారికి ఫిర్యాదుచేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ...తనకు ఉన్న పెద్దచెర్వు పారకం ఒంపుకాలువ కింద ఉన్నటువంటి 1.05గుంటల పొలంలో పండించి హార్వెస్టర్‌తో కోసిన దాదాపు 5పుట్లు వరిధాన్యం (దాదాపు 30క్వింటాళ్ళు)ను రాశిగా పోసి జాగ్రత్త పరుచుకుని ఇంటికి వచ్చామన్నారు.మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తలు నాపై కక్ష్యతో కేవలం నావద్ల రాశివరకు నిప్పుపెట్టడంతో వడ్లపై పరిచిన తాటిపత్రిలతోపాటు వడ్లుకాలిపోయి తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధికారులు స్పందించి ఈ చర్యకు పాల్పడిన దుండగులను గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకుని,తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# ఎమ్మెల్యే పేరుతో టీఆర్ఎస్ నేత రైతు భూమి కబ్జా

### - గంజాయి సాగు చేస్తున్నారనే నెపంతో రైతుపై వేధింపులు
### - పట్టణ పోలీస్ స్టేషన్ ముందు గోడును వెల్లబుచ్చిన రైతు భూక్యా హాప్లా

*మహబూబాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:*



మా తాత ముత్తాతల నుండి సర్వే నెం.125లో ఉన్న మూడు ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటు న్నామని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిదిలోని బేతోలు ప్రాంతానికి చెందిన భూక్యా హాప్లా నాయక్ తెలిపారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ ముందు కుటుంబ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ బేతోలు ప్రాంతానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రావు అనే వ్యక్తి ఎమ్మెల్యే శంకర్ నాయక్ అండతో సీతామహాలక్ష్మి పేరు మీద నాకున్న భూమిని రిజిస్టర్ చేయాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గత రెండు రోజుల క్రితం అర్ధరాత్రి పోలీసు అధికారులు మా ఇంటికి వచ్చి గంజాయి సాగుచేస్తున్నట్లు మాకు సమాచారం ఉందని చెప్పి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఇబ్బందులు పెడుతున్నారని రైతు కుటుంబీకులు ఆరోపించారు. భూమిని వదిలేస్తే గంజాయి కేసు ఉండదని చెపుతున్నారని, గతంలోనే రియల్ ఎస్టేట్ వ్యాపారి మాశెట్టి ఉప్పలయ్య, భూక్యా రాంజీలు ఎమ్మెల్యే బినామీలుగా ఉంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అందుకు తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

*రేగొండ, నవంబర్ 23, ప్రభాతవార్త*

అధిక ఇబ్బందులు తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలకేంద్రంలో జరిగింది. పోలీసులు, మృతుని కుఉటంబ సభ్యులు




తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన మోరే ప్రభాకర్(49) తనకున్న భూమిలో వ్యవసాయం సాగు చేసుకుంటూ, పరకాలలో హమాలి పని కూడా చేసుకుంటూ జీవనాన్ని కొన సాగిస్తున్నాడు. ఈక్రమంలో గత కొంతకాలంగా పంట రాకపోవడంతో అప్పుల పాలయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బుధవారం తెల్లవారుజామున వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మృతుని భార్య కరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

## వ్యవసాయ బావిలో పడి వృద్ధుడి మృతి

*చిట్యాల, నవంబర్ 23, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఎస్ఎం కొత్తపెల్లి గ్రామానికి చెందిన జంగా రాజయ్య అనే వృద్ధుడు గత ఏడాదిగా మతిస్థిమితం కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతున్నట్లు చెప్పారు. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్‌కు తన బంధువుల ఇంటికి బయలుదేరుతూ ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి సోదరుడు జంగా రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ మధుసూదన్ కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం పంపినిట్లు ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు.




# బహుజన రాజ్యాధికార స్థాపనే ఆర్ఎస్పీ లక్ష్యం

-ఘనంగా డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

-బిఎస్పి మండల అధ్యక్షులు సంగి రవి.

టేకుమట్ల నవంబర్ 23, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న బహుజన రాజ్యాధికారం స్థాపనే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ (ఆడిషనల్ డిజిపి రిటైర్మెంట్ ) 55వ జన్మదినం పురస్కరించుకొని టేకుమట్ల మండల కేంద్రంలో కేక్‌కట్ చేసి ప్రతిజ్ఞ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు భోజనం సమాజ్‌పార్టీ మండల అధ్యక్షులు సంగి రవి తెలిపారు. అనంతరం



ఆయన మట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సుదీర్ఘకాలం ఐపిఎస్ పదవిలో కొనసాగుతు సాంఘీక సంక్షేమ హాస్టల్ల రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టి సాంఘీక సంక్షేమ హాస్టల్లో చదువుతున్న ఎందరో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ చక్కటి క్రమ శిక్షణతో కూడిన విద్యను బోధించడం కోసం ఆయ సంస్థలలో పని చేసే సిబ్బందికి ఎప్పటికప్పుడు విదుల పట్ల అంకిత భవంతు పని చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ ఆకస్మిక తనిఖీలు చేస్తూ సాంఘీక సంక్షేమ విద్యార్థుల జీవితాల్లో వెలుగుంపిన మహా మేధావి అని ఆయన అన్నారు. , డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కే దక్కిందని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చూపిన మార్గంలో గర్భిణీ విద్యార్థులు చదువుకొని డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారని బహుజన సమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు సంగి రవి అన్నారు. బహుజన సమాజ్ పార్టీ కో కన్వీనర్ మాడుగుల వెంకట్ డీఎస్పి మండల నాయకులు ఆకినపల్లి మహేందర్ సంగి రవివర్మ, కొల్గూరి సదానందం గోసికంటి అశోక్ సంగి మధుకర్ సంగి అంజి పవన్ కళ్యాణ్ సంగి వంశీ రవి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిపి

రాయపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండర్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని తీర్మాలాయపల్లి గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, రైతు కోఆర్డినేటర్ మైబురెడ్డి, మాజీ సర్పంచ్ పశపాక కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ పంచాయతీ వర్కర్స్ యూనియన్ పోస్టర్ ఆవిష్కరణ

రాయపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం నవంబర్ 26, 27లలో నాగర్ కర్నూల్‌లో జరుగు రాష్ట్ర మహాసభల గోడ పత్రికను వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెల్లి ఉప్పలయ్య విడుదల చేస్తూ మన సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యచరణ ప్రణాళికను తయారు చేసి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్, రామచంద్రయ్య, సంపత్, రాజు, ఉప్పాలమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలోని వివిద పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెద్దల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ఆరు నెలలుగా కోడిగుడ్ల బిల్లులు, 6నుండి 8వ తరగతికి సంబందించిన విద్యార్థుల జనరల్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వారన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక సరైన జీతం లేక అరిగోస పడుతున్నారని,వారి కష్టాలకు ప్రభుత్వం కూడా స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే 6నెలల బిల్లులు విడుదల చేయని పక్షంలో మధ్యాహ్న భోజన కార్మికులందరిని సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొమరం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## రేంజర్ మృతిపట్ల రెవెన్యూ సిబ్బంది సంతాపం

అశ్వాపురం,నవంబర్23,ప్రభాతవార్త.



చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామపంచాయితీ శివారులోవున్న ఎర్రబోడులో మంగళవారం గొత్తికోయల దాడిలో మృతిచెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావుకు బుధవారం తహశీల్దార్ వి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తహశీల్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో వున్న అధికారిపై గొత్తికోయలు వేటకొడవళ్ళతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ,ఇది సమాజానికి గొడ్డలిపెట్టు లాంటిదని,మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మొండికుంటలో పోడు భూముల గ్రామసభ

అశ్వాపురం,నవంబర్23,ప్రభాతవార్త.



ప్రభుత్వ ఆదేశాలమేరకు మొండికుంట గ్రామపంచాయితీలో బుధవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన పోడుభూములు గ్రామసభ నిర్వహించారు.సభలో ముందుగా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామపంచాయితీ శివారులోవున్న ఎర్రబోడులో మంగళవారం గొత్తికోయల దాడిలో మృతిచెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావుకు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు.మొండికుంట హాబిటేషన్‌లో 453మంది పోడుభూమి హక్కుపత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా,242మంది దరఖాస్తుదారుల భూములు సర్వేచేసి,సబ్‌డివిజనల్ కమిటికి సిఫార్సు చేశామని,మిగిలిన 211మందిలో కొందరు భూమిపై సాగులో లేరని,కొన్ని భూములలో అటవీ అధికారులు మొక్కలునాటడం జరిగిందని,మరికొంతమంది సర్వేకు అందుబాటులో లేకపోవడంతో సర్వే పూర్తి కాలేదన్నారు.సర్వే పూర్తయిన వారికి పోడుపట్టాలు అందజేయాలని,సర్వే చేయనివాటిని సర్వేచేయాలని గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసింది.ఈ కార ్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,ఎంపీటీసీ కమటం నరేష్,ఎఫ్ఆర్‌సీ కమిటి అధ్యక్షుడు కొమరం నర్సింహారావు,కార్యదర్శి తెల్లం లాలయ్య,ప్రత్యేక అధికారి సాయి కార్యదర్శి సైదులు,పోడుసాగుదారులు పాల్గొన్నారు.

## కూనవరం-బొంబాయి కాలనీ రోడ్డు మరమ్మత్తులు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మణుగూరు రైల్వే గేట్ నుంచి బొంబాయి కాలనీ వరకు సత్వరమే రోడ్డు మరమ్మత్తులు చేయాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్కే నాసర్‌పాషా సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఆయన బుధవారం కూనవరం రైల్వే గేట్ వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రోడ్డు అధ్వానంగా తయారైందని, కూనవరం గ్రామస్తులతోపాటు కాలనీ వాసులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐఎఫ్‌టీయూ నాయకులు ఎ.మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీవర్ సర్వేను పరిశీలించిన డాక్టర్ దుర్గానరేష్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం పగిడేరు పంచాయతీలోని శాంతినగర్‌లో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ దుర్గానరేష్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు. అనంతరం విజయనగరం, పగిడేరు సబ్ సెంటర్లను సందర్శించి రికార్డులు పరిశీలించారు. సమయ పాలన పాటించాలని, షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులైన వారికి ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, సుజాత, శైలజ, కౌసల్య, దుర్గాభవానీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసత్యసాయి సేవా సమితి అల్పాహారం పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది కార్మికుల కుపైగా శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం సత్యసాయిబాబా 97వ జయంతి వేడుకల్లో భాగంగా అల్పాహారం, స్వీట్ ప్యాకెట్లు అందజేశారు. అనంతరం అమ్మా, నాన్న వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కన్వీనర్ సతీష్‌కుమార్ తెలిపారు.

# యూనివర్శిటీని కాపాడుకుందాం

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**




ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు23 ప్రభాతవార్త : యూనివర్శిటీని కాపాడుకుందాం - న్యాక్ ఎ++ సాధించుకుందారం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బోధనేతర సంఘాల అసమ్మతి సమ్మె నేపథ్యంలో విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఉద్యోగులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఒక కుటుంబంలా పనిచేసి సమస్యలను పరిష్కరించుకుందామని, తాను వైస్‌ఛాన్సలర్ కాకముందు నుంచి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు నిబంధన మేరకు చేపట్టినట్లు తెలిపారు. న్యాయపరమైన, నిబంధనలకు అనుగుణంగా ఉన్న పెండింగ్ పనులు చేయడానికి సిద్ధం అన్నారు. అడ్మినిస్ట్రేషన్‌పై ఒత్తిడి వద్దన్నారు. రాబోవు న్యాక్ గుర్తింపులో భాగంగా అవగాహన ఒప్పందాలపై శ్రద్ధ పెట్టి ప్రతిష్టాత్మక సంస్థలతో కలుస్తున్నట్లు తెలిపారు. విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులను బలవంతంగా వారి పని అడ్డుకోవడం, ఆఫీస్‌లు బంద్ చేయడం సరికాదన్నారు. అడ్మినిస్ట్రేషన్ నిజాయితీగా పనిచేస్తున్నదని, ప్రమోషన్‌లు, ట్రాన్స్‌ఫర్‌లు, అదనపు పనివేతనం, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ల నియా మకం, లైబ్రరీ అసిస్టెంట్ 2 నియామకాలు, సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి పనిలోకి తీసుకోవడం మొదలైన నిబంధనల మేరకు సాంకేతిక పరమైన అడ్డంకుల తొలగింపు మేరకు పూర్తి చేయడానికి అడ్మినిస్ట్రేషన్ సానుకూలంగా ఉందన్నారు. యూనివర్శిటీ అభివృద్ధికినిరంతరం శ్రమించాలన్నారు. సాధించిన న్యాక్ ఏగ్రేడ్‌ను కాపాడుకుందాం అన్నారు. చివరి పనిరోజు వరకు విశ్వవిద్యాలయ అభివృద్ధికి శ్రమిస్తున్నామన్నారు. మెరుగైన న్యాక్ గ్రేడింగ్‌కు అందరం పనిచేద్దాం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జీతాల కటకట నుంచి బయటపడి పీఆర్‌సీ బకాయిలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని, అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తుందని, బోధనేతర సిబ్బంది తమవంతు కృషి చేయాలని ఉద్బోదించారు. ప్రస్తుత సమయంలో న్యాక్ మన అత్యవసర ప్రాధాన్యత అని అన్నారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్విరాజ్ సమయోజకులుగా వ్యవహరించారు.

# కేయూ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్‌తో అవగాహన ఒప్పందం



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు23 ప్రభాతవార్త : కేయూ వివిధ ప్రతిష్టాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటుందని. దీనిలో భాగంగా మంగళవారం రాత్రి హైదరాబాద్, బాలానగర్‌లోని భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజ్ ఎంఎస్ఎంఈ, టూల్‌రూమ్ సెంట్రల్ ఇన్‌స్టిటూనయట్ ఆఫ్ టూల్ డిజైన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందం ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, మెకానికల్ విభాగ విద్యార్థులు వారి ప్రయోగశాలలు, వర్క్‌షాప్‌లు, గ్రంథాలయాలు ఉపయోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. యూనివర్శిటీ ఇండస్ట్రీ లింకేజీ ఇది చాలా ఉపయోగపడుతుంది. ప్రాక్టికల్ నాలేడ్జ్ పొందే విధంగా వనరుల మార్పిడి జరుగుతుంది. విద్యార్థులతోపాటు అధ్యాపకులు ఈ అవకాశం నిబంధనల మేరకు ఫేజులతో ఉపయోగించుకోవచ్చు. ఇండస్ట్రీలో వస్తున్న సాంకేతిక మార్పులు, ప్రపంచ సంస్థలో వస్తున్న నూతన టూల్స్‌ను రివర్స్ ఇంజనీరింగ్ ప్రక్రియ ద్వారా దేశీయంగా తక్కువధరకు, నాణ్యత కోల్పోకుండా ఇక్కడే తయారు చేసుకోవచ్చు. ఈ నెట్‌వర్కింగ్‌తో విశ్వవిద్యాలయ విద్యార్థులు అధ్యాపకులతోపాటు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్-ఎంఎస్ఎంఈ కి కూడా ఉపయోగపడుతుందని వీసీ ఆచార్య టి.రమేష్ తెలిపారు. దీనికి సంబంధించిన అవగాహన ఒప్పంద పత్రాలను రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ -ఎంఎస్ఎంఈ ప్రిన్సిపాల్ డైరెక్టర్ జి.బ్రహ్మేశ్వరయ్య మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగాల డీన్ ఆచార్య టి.శ్రీనివాసులుతోపాటు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఎంఎస్ఎంఈ డిప్యూడీ డైరెక్టర్ సుగ్యాన్ రంజన్ దల్లై, డాక్టర్ ఉదయభాస్కర్‌రెడినడ, ఎస్.రామకృష్ణతోపాటు ఇంజనీరింగ్ విభాగాల డీన్ ఆచార్య టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వృద్దుడు మృతి

గార్ల, నవంబర్23 ప్రభాతవార్త: చేపల వేటకు వెళ్ళిన ఓ వృద్ధుడు చెరువులో ప్రమాదవశాత్తు చేపలవల కాళ్ళకు చిక్కి చెరువులో మునిగి మృతిచెందిన విషాధసం ఘటన మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన టేకుమట్ల పాపయ్య(65) రోజు సుతారి, కూలీపనులను చేసుకుంటు జీవనం కొనసాగిస్తుంటాడు.



ఎక్కడ పనిదొరకకపోవడంతో గ్రామం సమీపంలోని మర్రికుంట చెరువులో చేపల వలతో వేటకు వెళ్ళి చెరువులోకి దిగి వలవేసి చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చేపలవల కాలికి చుట్టుకోవడంతో చెరువులో మునిగిపోవడంతో సమీపంలోని వ్యవసాయ కూలీలు పోలీసులకు సమాచారం అందించగా సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని గజీతగాళ్ళతో మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. మృతుడి కుమార్తె కొండలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

## ప్రతి షాపు యజమాని సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి



నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త పట్టణంలో దొంగతనాలను నివారించేందుకు ప్రతి షాపు యజమాని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏసీపీ సంపత్‌రావు కోరారు. బుదవారం సాయంత్రం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణంలో వర్తక, వ్యాపార యజమానులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని కొంత మంది పెద్దలు ఆయా షాపులపై కన్నేసి దొంగతనానికి పాల్పడే అవకాశం ఉన్నందున షాపు యజమానులందరు ఎవరికి వారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను నివారించవచ్చన్నారు. ఒక వేళ దొంగతనం జరిగిన దొంగలను పట్టుకోవడానికి సులువుగా ఉంటుందని ఇందుకోసం ప్రతి షాపు యజమాని తన రక్షణతో పాటు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐలు బొజ్జ రవీందర్, సురేష్‌లు పాల్గొన్నారు.




## అభివృద్ధికి మానవ వనరులు అవసరం



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు23 ప్రభాతవార్త : మానవ వనరుల వినియోగంతోనే సుస్థిర ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చునని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రపంచ జనాభా 800కోట్లకు చేరిన సందర్భంగా యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాలలో బీఏ మొదటిసంవత్సరం విద్యార్థులు నిర్వహించిన చర్చ కార్యనరకమంలో పాల్గొన్న ప్రొ.ఐలయ్య మాట్లాడుతూ సమ్మిళిత వృద్ధి సుస్థిర ఆర్థికాభివృద్ధి జనాభా పరిమాణం నాణ్యతపై ఆధారపడి ఉంటుంది కాబట్టి మానవ వనరులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకునే ప్రణాళికలను ప్రభుత్వాలు సిద్ధం చేసినప్పుడే జనాభా ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. గత రెండు దశాబ్దాలలో ప్రపంచ జనాభా 200కోట్లకు భారతదేశ జనాభా 45కోట్లకు పైగా పెరగడం వలన పర్యావరణం నిరుద్యోగం, పేదరికం ఆహారకొరత, మురికివాడలు, ధరల పెరుగుదల లాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ శేషు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

## 25నుంచి కేయూ పీహెచ్‌డీ ఎంట్రెన్స్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు23 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్శిటీ నిర్వహిస్తున్న పీహెచ్‌డీ ఎంట్రెన్స్ పరీక్షలను నవంబర్ 25, 26,27తేదీలలో నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలకు 28సబ్జెక్టులలో 3800మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ పరీక్షలను దూరవిద్యకేంద్రంలో ఉదయం 11గంటల నుంచి 12.30గంటలకు మధ్యాహ్నం 3గంటల నుంచి 4.30గంటల వరకు నిర్వహిస్తామని ప్రవేశాల సంచాలకులు ఆచార్య వాసుదేవరెడినడ తెలిపారు.

## ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రావు మృతి తీరనిలోటు



కొత్తగూడ నవంబర్ 23 ప్రభాతవార్త గుత్తి కోయల దాడిలో మృతి చెందిన ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రావుకు కొత్తగూడ అటవి శాఖ అధికారులు నల్లబ్యాడ్జీలు దరించి మౌనం పాటించి నివాళ్ళు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాస్‌రావు మృతి అటవి శాఖకు తీరనిలోటని అన్నారు.ప్రభుత్వం పోలీసులకు ఇచ్చినట్లు ఉపాకులు మాకు ఇవ్వాలని లేకుంటే విధులు నిర్వహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ఓలు,ఎఫ్ఎస్ఓలు,ఎప్‌బీఓలు పాల్గొన్నారు.

## రైతుసంఘం మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి, నవంబరు23 ప్రభాతవార్త : ఈనెల 27,28,29తేదీల్లో నల్గొండ జిల్లాకేంద్రంలో జరిగే రైతుసంఘం రాష్ట్ర రెండవ మహాసభల వాల్‌పోస్టర్‌ను బుధవారం గూడూరులో ఆవిష్కరించారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు సోమయ్య, సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల ఫలితంగా రైతుల ఆదాయం తగ్గుతుందని అన్నారు. ఉపకరణాల ధరలు విపరీతంగా పెరుగుతున్న స్థితిలో కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలు పెంచకపోవడం వల్ల రైతులు రుణగ్రస్తులు అవుతున్నారన్నారు. కనీస మద్ద తు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించకపోవడం వల్ల రైతులు నష్టపో తున్నారన్నారు. మహాసభలకు రైతులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు,రాజయ్య, సంపత్, సమ్మయ్య, సారయ్య, సతీష్, కొమురయ్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



**నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని బుధవారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇ ండ్లు ఏళ్లు గడిచిన కూడా ఇప్పటివరకు ఓ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నర్సంపేట నియోజకవర్గంలో వేలాది మంది పేదలు అనేక సంవత్సరాలుగా ఇంటి స్థలాలు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తూ అద్దెలు కట్టలేక అనేక ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎనిమిదిన్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికీ కూడా డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా నిర్మంచని పరిస్థితి ఉందని అన్నారు.నర ్సంపేట పట్టణంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కడుతామని శంకుస్థాపన చేసి భూమిలో ప్రజలకు అవసరాలకు ఉపయోగపడే ఆసుపత్రికి కడుతున్నందున సంతోషిస్తూన్నామని,కానీ మిగాతా మిగిలిపోయినటువంటి భూమిలో డబుల్ బెడ్ రూమ్‌లు కటించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది పేదలు ఇఇంటి స్థలాలు ఉన్నప్పటికీ వారికి కట్టుకునే స్థోమత లేక ఇల్లు నిర్మంచుకోకుండా పూరి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు.మొదటగా ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షలు ఇస్తామని చెప్పి అసెంబ్లీలో మూడు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఏఒక్కరికి కూడా మూడు రూపాయలు కూడా ఇవ్వలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా, ప్రజా సంఘాల జిల్లా నాయకులు బోళ్ల సాంబయ్య, చింతకింది తిరుపతి, గడ్డమీది బాలకృష్ణ, పుచ్చకాయల నరసింహారెడ్డి, సింగారపు బాబు, మొలుగూరి రాజు, అనిల్, ఎండీ ఫరీదా, విజయ, స్వప్న, కార్తీక్, నాగమణి, వీరన్న, గణేష్, విజయలక్ష్మి, నరసింహారాములు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే బాలికల ఎదుగుదల



**నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**

బాలికలు నిత్యం పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన ఎదుగుదల ఉంటుందని స్త్రీ వైద్య నిపుణురాలు సంధ్యారాణి పేర్కొన్నారు. మండలంలోని నందిగామ పాఠశాలలో బుధవారం సఫల భారత ఫౌండేషన్ హన్మకొండ లక్ష్మినర్సింహవైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకుబ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో బాలికలకు అన్ని రకాల ఉచిత పరీక్షలు నిర్వహించి మందుల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యురాలు సంద్యారాణి మాట్లాడుతూ బాలికలు పౌష్టికరమైన ఆహారం తీసుకోవడంతో పాటు తరుచు వ్యాయామం చేయాలని తద్వారా శరీర పటిష్టత సంపూర్ణ ఆరోగ్యం కలుగుతాయని దీంతో చదువుల్లో, ఆటల్లో చురుకుగా పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం 8, 9వ తరగతిలో బాలికలకు పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు అందజేసి పలు సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు తేజా, సౌజన్య, స్థానిక సర్పంచ్ నాగులగాని సలేంద్ర నాగేశ్వర్‌రావు, ఫౌండేషన్ ఫౌండర్ రిటైర్డ్ ఎంఇవో శ్యామ్‌సుందర్, ఉపాధ్యాయ సిబ్బంది బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో తెలంగాణ ముందుంజ



**నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**

దేశంలోనే ప్రజలకు అందించే సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామానికి చెందిన పొన్నాల హరీష్, అరవింద్ అనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్మానించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో యువత ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊరటి అమరేందర్, క్లస్టర్ ఇన్‌చార్జి మామిండ్ల మోమన్‌రెడ్డి, గండె శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలి

**నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**

విద్యార్థులు విద్యనభ్యాసిస్తూ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. ఇటీవల జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో జరిగిన చెకుముఖి టాలెంట్ పోటీలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలైన విద్యార్థులకు దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంగా పోటితత్వంతో ఇటు చదవుల్లో అటు ఆటల్లో ముందుకు రావాలని దీంతో పాఠశాలతో పాటు ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని ఆమె పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ చెకుముఖి టాలెంట్ టెస్ట్ పోటీల్లో విద్యార్థులు విజయం సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు తహసీల్దార్ చేతుల మీదుగా శాలువాతో ఘన సన్మానం చేశారు. స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## సూరిపల్లిలో పోలీసు కళాజాత ప్రదర్శన

**చెన్నారావుపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక సూరిపల్లి గ్రామంలో బుదవారం సాయంత్రం పోలీసు కళాజాత ప్రదర్శన చేపట్టారు. ఓరుగల్లు పోలీసు కళాబృందం సభ్యులు పలు అంశాలపైన ప్రదర్శనలు నిర్వహించారు. సైబర్ నేరాలు, మూడనమ్మకాలు సాంఘీక దురాచారాలు, మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలపైన బృందం సభ్యులు ఆలపించిన పాటలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో పాల్గొన్న ఎస్ఐ తోట మహేందర్ మాట్లాడుతూ ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ముఖ్యంగా యువతీ యువకులు, విద్యార్థులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు, ఆఘాయిత్యాలు జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు ఎప్పుడు సిద్దంగా ఉంటారన్నారు. ఇందుకు ప్రజలు సైతం తమవంతు సహకారం అందివ్వాలన్నారు.

# నర్సంపేట వార్త

## శీతాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

**నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**



గత 15 రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి శీతాకాలం తీవ్రత ఎక్కువ ఉండటంతో వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని మేడపల్లి వైద్యాధికారి, నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల ఇన్‌చార్జి వైద్యాధికారి కే.శశికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుదవారం ఆయన మాట్లాడుతూ వృద్ధులు, ఆస్తమా వ్యాధిగ్రస్తులు, చిన్నపిల్లలు చలితీవ్రత దృష్ట్యా వెచ్చగ ఉండే ప్రదేశంలో ఉండటంతో పాటు శ్వటర్, తల మఫ్యూలర్, కుల్లా ధరించి ఇంట్లోనే ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉదయం పది గంటలు దాటిన తర్వాతే బయటికి వెళ్లాలని సాయంత్రం ఐదు గంటల లోపే ఇల్లు చేరుకోవాలన్నారు. జ్వరం, దగ్గు, జలుబు, శాస్వ సంబందించిన ఇబ్బందులు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి తగు చికిత్స పొందాలని ఆయన మండల ప్రజలను కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**



పట్టణంలోని 24వ వార్డులో నివసిస్తున్న కడివెండి సదానందం లక్ష్మి నరసింహాచారి తల్లి కడివెండి లక్ష్మీబాయి 14 నవంబర్ 2022 రోజున మరణించగా వారి కుటుంబానికి మానసికమైన ధైర్యాన్ని ఆ కుటుంబానికి దేవుడు తోడుగా ఉండాలని కోరుకుంటూ 24వ వార్డు కౌన్సిలర్,టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 24వ వార్డు టీఆర్ఎస్ అధ్యక్షుడు పెరమండ్ల రవి, ఉపాధ్యక్షుడు పడిశాల స్వామి, ప్రధాన కార్యదర్శి కిస్టోజు సాంబమూర్తి, పొనుగోటి ఉమా, పొనుగోటి రమేష్, శ్రీనాథ్, శ్యామల, లలిత, మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ అమలు రోజును విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ అమలులోకి వచ్చిన నవంబర్ 24వ తేదిని అన్ని వర్గాల ప్రజలు పండుగలా జరుపుకొని విజయవంతం చేయాలని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నెల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేదావి అంటరానితనం అస్పృశ్యత నివారణ కోసం ఉద్యమించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నవంబర్ 26న అమల్లోకి వచ్చిందని దీనిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని దళిత సంఘాల ఆధ ్వర్యంలో సమావేశాలు నిర్వహించ ్బడుతాయని ఈ సమావేశానికి అధికారులు, అనాధికారులు, దళిత, బీసీ, మైనార్టీ, సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

### గ్రామకమిటీ అధ్యక్షునిగా సనుగోజు రమేష్ చారి



**వెంకటాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా బుధవారం జరిగింది. అధ్యక్షునిగా సనుగోజు రమేష్ చారి, ఉపాధ్యక్షునిగా దూరిశెట్టి రాజేందర్, ప్రధానకార్యదర్శి సనుగోజు శంకరయ్య, కోశాధికారిగా రాజేందర్, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

## అటవీ అధికారిపై దాడి హేయమైన చర్య



**వెంకటాపురం(నూగూరు),నవంబర్23,ప్రభాతవార్త:**
చంద్రుగోండ అటవీరేంజ్ అధికారి శ్రీనివాసరావుపై అమానుషంగా దాడి చేసి హత్య చేయడం పట్ల స్ధానిక అటవీశాఖ రేంజ్ అధికారులు ఖండించారు అయన మృతిపట్ల ప్రగాఢ సంతాపంతెలపడంతోపాటు మౌనంపాటించిన అనతరం ర్యాలీ నిర్వహించారు ఈందర్భంగా వారుమాట్లాడుతూ పోడుభూములపై ఒక ప్రక్క ప్రభుత్వం సర్వే నిర్వహిస్తుండగా ఇటువంటి చర్యలుకు దిగడం మంచి పరిణామం కాదు అని హత్య చేయాల్సి అంత తప్పు అటవీశాఖ అధికారులు ఏం చేశారు అని విధినిర్వహణ ఉండగా ఇటువంటి దాడులకు పాల్పడం హేయమైన చర్య అని భవిష్యత్‌లో ఇటువంటివి పునారావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలన్నారు ఈకార్యక్రమంలో తాహశిల్దార్ అంటి నాగరాజు, ఎంపిడివో బాబు,సూపరిండెంట్ రామ్‌గోపాల్,అనంద్‌బాబు,వేణు రాములు, ఎఫ్‌ఎస్‌ఓలు దేవా, చంద్రమెహన్ నారయణ పాల్గోన్నారు.

## భారత జ్యాడో యాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

### రైతలకు అండగా కాంగ్రెస్... ఎమ్మెల్యే సీతక్క

**ఏటూర్‌నాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:**
రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జ్యాడో యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. స్థానిక బీఆర్ . పంక్షన్ హాలులో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు చిట మట రఘు అధ్యతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సీతక్క పాల్గొని మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాద యాత్ర కన్యాకుమారి నుంచి మొదలై 12 రాష్ట్రాల గుండా 150 రోజులలో 3575 కిలోమీటర్లు పయాణించి జమ్ములో 2023 ఫిబ్రవరి 3న ఈ పాద యాత్ర ముగుస్తుందని అన్నారు. భారతావణిని ఏకం చేయడమే ఈ యాత్ర లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యున్నతికి కలిసి కట్టుగా పని చేసి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, కన్నాయిగూడెం జెడ్పిటీసీ నామకరణ్ చంద్ గాంధీ, ఎండి. అప్సర్‌పాషా, ఖలీల్ ఖాన్, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ అధికారి హత్య అమానవీయం



**ములుగు టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త**
ఖమ్మం జిల్లాలో ఫారెస్ట్ అధికారి హత్య అమానవీయమని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ,గౌరవ అధ్యక్షులు మడుగూరి నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఫారెస్ట్ అధికారి హత్యను నిరసిస్తూ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారి హత్యను పార్టీలకతీతంగా, సంఘాలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరం రవికాంత్, పట్టణ అధ్యక్షులు కలాలి మొగిలి,జిల్లా ఉపాధ్యక్షుడు బోడ కుమార్, సుధాకర్, వసంతరావు, రమేష్ అనిల్, రాజేష్ పోషయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

**ములుగు టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త**
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బండారుపల్లి గురుకుల పాఠశాల వరకు వీధి లైట్లు అమర్చాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం మొహన్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు పంచాయితీ కార్యదర్శి సిరంగి మహేందర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఉదయం వాకింగ్ వెళ్లే వారికి లైటింగ్ లేకపోవడంతో ఇ ఇబ్బంది పడుతున్నారని, లైటింగ్ ఏర్పాటు చేస్తే వాకర్స్ పెరిగే అవకాశం ఉందని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బిఎస్పీ మండల అధ్యక్షుడు చాగంటి రమేష్, సందీప్ కుమార్, నర్స య్య, ప్రభాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ నిర్వహణ జరగలేదు

### సర్పంచ్ కోర్సా నర్సింహామూర్తి

**వెంకటాపురం(నూగూరు),నవంబర్23,ప్రభాతవార్త:**




మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీలోని పోడు భూములపై నిర్వహించిన గ్రామసభని ఆదివాసీలు వాకౌట్ చేసి రద్దు చేశారు అని కాని కోన్ని దినపత్రికల్లో జరగని గ్రామసభ జరిగినట్లుగా ప్రచురితం అయ్యాయి అని కాని గ్రామసభ రద్దు అయింది తెలిపారు పెసా గ్రామసభ నిర్వహించాలని అయన డిమాండ్ చేశారు అటవీహక్కుల చట్టాన్ని అనుసరించి లబ్దిదారులకు న్యాయం చేయాలని అలా కాకుండా మయమాటలతో ప్రభుత్వం మభ్యపెడుతుంది అని అన్నారు. కేవలం సాంకేతిక ఆదారాలు అంటూ ఆదివాసీలకు అనా ్యయం చేస్తున్నారు అని పెసాగ్రామభలు నిర్వహించి మెజారీటి సాగుదారులను గుర్తించి హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు.

## విద్యార్ధులకు స్టేషనరి పంపిణీ

**వెంకటాపురం(నూగూరు),నవంబర్23,ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాద్యాయులు పీర్ల కృష్టబాబు కుమార్తె పూజామయిశ్రీ జన్మదినం సందర్భంగా అమ్మస్వచ్ఛంద సంస్ధ అద్వర్యంలో మండల పరిధిలోని మంగవాయి, వెంకటాపురం, దానావాయిపేట గ్రామాల్లోని ప్రభుత్వపాఠశాలలోని విద్యార్ధులకు అంచ్‌బాక్స్‌లతో పాటు విద్యార్ధులకు అవసరం అయ్యే స్టేషనరిని వితరణ అందజేశారు నిరుపేద విద్యార్ధులకు సాయం అందించడం పట్ల అక్కడి ఉపాద్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈకార్యక్రమంలో పీర్ల స్వరూపారాణి,సాత్వీకాకృష్ణ,పండా రామరావు,పరమేశ్వరావు పాల్గోన్నారు.






## ఫారెస్టు రేంజర్ హత్య దారుణం

### ఖండించిన తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు సంజీవ, నాగేశ్వర్ రావు



**ములుగు, నవంబర్ 23, ప్రభాతవార్త :**
ఫారెస్టు అధికారి హత్యను ములుగు జిల్లా కేంద్రంలో భోజన విరామ సమయ ంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, గౌరవ అధ్యక్షులు మడుగూరి నాగేశ్వర్ రావు నిరసన తెలుపుతూ ఖండించారు. అనంతరం జిల్లా ఫారెస్టు రేంజ్ కార్యాలయానికి వెళ్లి హత్యకు గురైన రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు చిత్రపటానికి నివాళులర్పించి, అటవీశాఖ అధికారులకు తమ సంఘీభావం తెలిపారు. ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శ



**ములుగు, నవంబర్ 23, ప్రభాతవార్త :**
ములుగు మండలం సర్వాపూర్ పరిధిలోని జగ్గన్నగూడెంకు చెందిన పెనుక వెంకటయ్య ఇల్లు మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి నగదు, బియ్యం, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, దుస్తులు, బెడ్ షీట్లు అందించారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని, అధైర్యపడవద్దని తెలిపారు. ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షులు అప్పాజి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ ఆవుల లక్ష్మణ్, పసర్పంచ్ బాగె రాజు, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ సానికొమ్ము ఆదిరెడ్డి, అధికార ప్రతినిధి ముడుతనపల్లి మోహన్, యూత్ నాయకులు ప్రశాంత్, చంటి, చింతం మల్లయ్య, జాడీ అనిల్, సమ్మయ్య, సురేష్, గణేష్, బల్గురి నవీన్, గజ్జి నగేశ్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులకు బ్లాంకెట్లు పంపిణీ

**ఏటూర్‌నాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:**
స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొండాయి ,దొడ్ల మల్యాల, షాపల్లి గ్రామాలలోని ఆదివాసీ గిరిజనులకు సీఐ రాజు, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రాజు గిరిజనులను గ్రామాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే పోలీసులకు సమాచారం అం దించాలని గిరిజనులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామాల గిరిజనులు, పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి



**జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై**

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు జిల్లా స్థాయి కళా ఉత్సవాలు నిర్వహించడం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి డా॥ ఎండీ అబ్దుల్ హై అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు ప్రభుత్వ బాలికల పాఠశాలలో జిల్లా స్థాయి కళాశాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని, ఈ కళా ఉత్సవాలు విద్యార్థులకు ఒక గొప్ప వరమని, విద్యార్థి దశ నుండే వారిని ప్రోత్సహించాలన్నారు. పాటల వలన మానసికోల్లాసంతో పాటు విజ్ఞానం, ఉపాధి లభిస్తుందని, చదువుతో పాటు కళలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందుల శ్రీరాములు, సుధాకర్, సదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాల్యా నాయక్, బాలాజి నాయక్, ప్రేమ్ సాగర్, రజని, బాబులాల్, రవీందర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటి దాడులు కేంద్రం పాలసీలో భాగం

**టి,ఈడీ దాడులు బిజేపి ప్రభుత్వం కొత్తగా చేస్తలేదు**

**క్రమ ఆస్తులు కానప్పుడు టీఆర్ఎస్‌కు భయం ఎందుకు**

**ఐటి ఈడి దాడులు ప్రతి రాష్ట్రంలో జరిగే ప్రకియే**

**వరంగల్ తూర్పు బిజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ నవంబర్ 23ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వాల పాలసీలో భాగమే ఐటి దాడులు జరుగుతున్నాయని వరంగల్ తూర్పు బిజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు మంత్రులు ఐటి ఈడీ దాడులను పక్షపాతం అనడంపై ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఐటి ఈడీ దాడులు పక్షపాతం అనడం విడ్డురంగా ఉందని తాటాకు చప్పుళ్లకు భయపడం ఉత్తర కుమార ప్రగల్బాలు ఎందుకని అన్నారు. ఐటి ఈడీ దాడులు రాజకీయ నాయకులపైనే కాదని అక్రమ ధనార్జన చేసే వాణిజ్య వ్యాపార వర్గాలపై ఉటుందని ఈ లాజిక్ తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వం పై నిరాధారమైన ఆరోపణలు చేయడం హేయమన్నారు. అక్రమ సంపాదన కానప్పుడు సంపాదించిన పైసకు ఆడిట్ ఉన్నప్పుడు మేక పులి ఘాంబీర్యం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికి దేశంలో చాలా రాష్ట్రల్లో వాణిజ్య, వ్యాపార, సెలబ్రేటీల ఇండ్ల పై ఇలాంటి దాడులు సహజంగానే జరిగాయని కానీ టీఆర్ఎస్ నాయకుల మాదిరిగా ఎవరూ పక్షపాతం అని ఆరోపించలేదని అన్నారు. నిజాయితీగా సంపాదిస్తే భయపడాల్సిన అవసరం లేదని ఒక వేళ అడ్డధారిలో సంపాధిస్తే చట్టం తమ పని తాను చేసుకుంటూ పోతుందని దానికి ఎవరు అతిధిలు కాదని సూచించారు. గంగుల కమాలాకర్ 2009లోనే గ్రానైట్ వ్యాపారంలో 211కోట్ల టాక్స్ నుంచి 11కోట్లు చెల్లించి 200కోట్లు ప్రభుత్వ ఖాజానకు గండికోట్టారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని గుత్తే దారులు, వాణిజ్య వ్యాపారులు ఒక తెలంగాణ రాష్ట్రంలోని అధికార పార్టీ లోనే ఉన్నారని అందుకే ఐటి ఈడీ దాడులకు జంకుతున్నారని ఈ సందర్భంగా వివరించారు.

# బంగారు భవిష్యత్తుకు విద్యార్ధి దశే కీలకం

**జీవితం కల సాకారం చేసుకోడానికి విద్యార్ధి నుండే కష్టపడాలి**

**మద్యం, మత్తు చెడు వ్యసనాలు మన సాంప్రదాయం కాదు**

**వరంగల్ ఎసిపి కలకోట గిరికుమార్**



**వరంగల్ క్రైమ్ నవంబర్ 23ప్రభాతవార్త:**
విద్యార్ధి దశ నుండే జీవితానికి బంగారు భవిష్యత్తు బాటలు వేసుకోవాలని వరంగల్ ఎసిపి కలకోట గిరి కుమార్ అన్నారు. బుధవారం మిల్స్ కాలనీ ఇన్స్‌పెక్టర్ ముస్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం స్టేషన్ పరిధిలోని ఓ ప్రవైటు కళాశాల విద్యార్ధులతో సైబర్ క్రైమ్ పై నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎసిపి మాట్లాడుతూ యువతీ యువకులు విద్యార్ధి దశనుండే మంచి అలవాట్లు చేసుకోవాలని విద్యార్ధి దశ నుండే సామాజిక జీవిత విలువలపె అవగాహన పెంచుకోవాలని అన్నారు. విద్యతో పాటు జీవితానికి సంభందించిన లక్ష్యాలను ఎంచుకోని కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు చెడు స్నేహలకు దూరంగా ఉండాలని ఈ వయసులో ఎలాంటి తప్పిదం చేసినా జీవితాలు అందాకారం అవుతాయాని గంజాయి, గుట్కా, డ్రగ్స మద్యం లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. దురాలవాట్లనుకు దూరంగా ఉండాలని, మంచి చదువు, ఉద్యోగం, మంచి కుటుంబం, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తల్లిదదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మద్యంకు మత్తుకు బానిసలుగా మారవద్దని మద్యం మత్తులో జరిగే అనార్ధాలను మనం టీవిలో ,, సోషల్ మీడియాల్లో చూస్తున్నామని అన్నారు. విద్యార్ధి దశ నుండే ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే సమాజంలో మంచి గుర్తింపు తల్లిదండ్రుల కలసాకరం చేసిన వారం అవుతామని అన్నారు. ఈ సమావేశంలో మిల్స్‌కాలనీ ఎస్సైలు కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# జోగిని బంధు ప్రవేశపెట్టాలి

**దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి**

**చుంచు రాజేందర్ డిమాండ్**




**హసన్‌పర్తి నవంబర్ 23ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా విభిన్న సంస్కృతిక మారుపేరుగా నిలుస్తున్న జోగినిలు, బసివిని, శివసత్తులు, మాతంగులకు దళిత బంధు మాదిరిగా జోగాని బంధు పథకాన్ని అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర డిమాండ్ చేశారు. బుధవారం హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో బముజన శివశక్తుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలలో జోగినిలకు ప్రత్యేక ఆవకాశం కల్పించాలన్నారు. జోగినిలకు నెలకు 3000 రూపాయల ఫించన్ మంజూరు చేయాలన్నారు. భూమిలేని జోగిని కుటుంబాలకు వ్యవసాయ భూమి, ఇంటి స్థలాలు, ఢబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిలించాలని, ఇతర మహిళలతో సమానంగా సమాజంలో జోగిని మహిళలను గౌరవించాలని, జోగినిలు ఉన్న ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయాలన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సమానంగా వీరికి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లాఅధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా నాయకులు చుంచు నరేష్, బౌతు రాధ, శశికళ,కళ్యాణి, ధనలక్ష్మి, అరుణ, అయిలమ్మ, కమల, రమాదేవి, రమ, సమ్మక్క, రజిత, బాగ్య, సారయ్య, శ్రీను, కుమార్, సుమన్, రవిందర్ పాల్గొన్నారు.

# కోతుల బెడద నుండి గ్రామానికి ఉపశమనం


**మామునూర్ నవంబర్ 23ప్రభాతవార్త:**
వరంగల్ కార్పోరేషన్ లోని 43వ డివిజన్ జక్కలొది గ్రామంలో కొతుల తో సమస్య తీవ్రంగా ఉందని స్దానిక కార్పోరేటర్ ఈదురు.అరుణ విక్టర్ కు గ్రామస్తులు విన్నవించడం జరిగింది. కోతుల సమస్య పై స్పందించిన కార్పోరేటర్ బుధవారం రోజు మున్సిపల్ అధికారుల తో మాట్లాడి కోతుల బెడద నుండి ఉపశమనం కల్పించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. మున్సిపల్ సిబ్బందికి వారికి సహకరించిన వారిలో డివిజన్ అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్, సానిటరీ ఇన్సెపెక్టర్ వెంకన్న, మైదం శేఖర్, జవాన్లు కృష్ణ, కిరణ్ లు పాల్గొన్నారు.

# దళితబంధు లబ్ధిదారుని యూనిట్ పరిశీలించిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో భాగంగా లబ్ధిపొందిన దేవరుప్పుల మండలంలోని బంజర గ్రామవాసి సంగి నర్సయ్య, జనగామ జిల్లాకేంద్రంలో మెన్స్‌వేర్ హబ్‌క్లాత్‌స్టోర్స్‌ను దళితబంధు పథకం ద్వారా ఏర్పాటు చేసుకున్నారు. అందులో భాగంగా లబ్ధిపొందిన ఆయన ఈ షాపు ద్వారా పొందుతున్న లాభాలను ప్రస్తుత పరిస్థితులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుడు మాట్లాడుతు తనకు దళితబంధు పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని, తద్వారా తాను తన కుటుంబం మంచి లాభాలు ఆర్జిస్తున్నామని నర్సయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య షాపులోని ట్రయల్‌రూమ్, స్టాక్‌ను పరిశీలించి భవిష్యత్‌లో మంచి లాభాలు ఆర్జించి వ్యాపారం ముందుకు తీసుకపోవాలని ఆయన సూచించారు. కలెక్టర్ వెంట ఎస్సీకార్పోరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, షాపు యజమాని సంగినర్సయ్య ఉన్నారు.

# ఇరవై ఏళ్లుగా అయ్యప్ప సేవలో...



**నర్సంపేట, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణానికి చెందిన రాగుల సతీష్ 20 సంవత్సరాలుగా అయ్యప్పసేవలో నిమగ్నమై కోటి భక్తులకు సేవలందింస్తూ అయ్యప్పస్వామిపై భక్తిని చాటుకుంటున్నారు. రాగుల సతీష్ వృత్తి రిత్య పట్టణంలో మటన్ షాపు నిర్వహిస్తున్నాడు. 2000 సంవత్సరంలో నర్సంపేట పట్టణ శివారు వరంగల్ రోడ్డులో ధర్మశాస్త అయ్యప్పదేవాలయం ప్రతిష్టాపన జరిగింది. 22 సంవత్సరాల నుంచి అయ్యప్పస్వామి భక్తితో మాలాదారణ చేశారు. నాటి నుండి దశాబ్ధాల కాలం వరకు అయ్యప్పస్వాముల పూజలు నిర్వహిస్తూ కోటి భక్తులకు సేవ చేస్తున్నారు. అదేవిధంగా గత 10 సంవత్సరాల నుంచి గురుస్వామిగా తోటి భక్తులకు మాలాదారణ చేస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం 41 రోజులు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతినిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామివారికి సేవ చేయడమే కాకుండా భక్తుల కోసం నిర్వహించే కార్యక్రమాలలో తనవంతు సహకారం అందిస్తున్నారు. సామాన్య మానవ లోకానికి భక్తిబావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో అయ్యప్పమాల వేస్తున్నట్లు సతీష్ తెలిపారు. భవిష్యత్‌లో కూడా ప్రతి సంవత్సరం మాలాదారణ చేస్తూ భక్తులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులలో విద్యాసామర్థ్యం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని

**ఏటూర్‌నాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:**
విద్యార్థులలో విద్యాభ్యాషణ సామర్థ్యం పెంచేందుకు ఉ పాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణి అన్నారు. ఏ టూర్‌నాగారం మండలంలో వివిధ పాఠశాలలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనికీ చేశారు. కస్తూర్బా పాఠశాల, నేతాజీ నగర్, పప్కాపురం ప్రాథమిక పాఠశాలను తనికీ చేశారు. అదే విధంగా విద్యార్థులకు అ అందించే మద్యాహ్న భోజన తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రంగా, రుచిరకంగా భోజనం అం దజేయాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ నిర్వహణ తీరును, టీఎ ల్ఎం నిర్వహణను కూడా పరిశీలించారు. విద్యార్థుల పుస్తక పఠన సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు మూస పద్దతిలో కాకుండా విద్యార్థులను ఆకట్టుకునే విధంగా విద్యా భోధన ఉండాలని సూచించారు. ములుగు వెలుగు యాప్ నందు ఉపాధ్యాయుల హాజరు తప్పకుండా నమోదు కావాలని సూచించారు. పప్కాపురం పాఠశాల అభివృద్ధికి దాతల ద్వారా పాఠశాల ఆవరణలో హ్యాండ్ పంప్ వేయించి విద్యార్థులకు తాగునీరు సౌక ర్యం కల్పించిన ప్రధానోపాధ్యాయులు సర్వర్ అహ్మద్‌ను ఈ సందర్భంగా డీఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల పర్యవేక్షణ అ ధికారి విక్రమ్ రాజు, ప్రధానోపాధ్యాయులు సర్వర్ అహ్మద్, కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పిపై. లక్ష్మీ, నేతాజీ నగర్ ప్రధానోపాధ్యాయులు రవీంధర్, ఉపాధ్యాయులు సబిహా అమతూర్, రెహమాన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విచ్చలవిడిగా ఆటోల పార్కింగ్‌తో జనం ఇబ్బందులు

### ఆటో అడ్డాల పేరుతో జులూం

### ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నా పట్టించుకోని ట్రాఫిక్ అధికారులు





**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ మహానగరం నడిబొడ్డున ఉన్న పోచమ్మమైదానం జంక్షన్ నగరం నడిబొడ్డున అత్యధిక రద్దీగా ఉండే ప్రాంతం అయినందున వాహనాలతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఈ క్రమంలో రోడ్డుపైనే కొంతమంది పైడిపల్లికి చెందిన ఆటో డ్రైవర్లు ఆటోలు విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తు మరి కొంతమంది డ్రైవర్లు మద్యం సేవించి వచ్చిపోయే వాహనాలకు, పాదాచారులకు ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని ముఖ్యంగా రోడ్డుపై ఉన్న దుకాణ సముదాయాలకు వినియోగదారులు రాకుండా ఇబ్బందులు కలిగిస్తున్నారని స్థానికులు మొరపెట్టుకున్నా ట్రాఫిక్ అధికారులు మొక్కుబడిగా పర్యవేక్షణ చేయడం వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం పరిపాటిగా మారింది. వరంగల్ పోచమ్మమైదానం జంక్షన్‌లో విచ్చలవిడిగా ఆటోలు నిలుపుతూ అడ్డాపేరుతో దుకాణదారులపై దుకాణదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నప్పటికీ సంబంధిత ట్రాఫిక్ పోలీస్ అధికారికి ఫోటోలతో సహా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రజలకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు తనిఖీల పేరుతో ప్రజలకు చలాన్లు విధించడమే కాకుండా నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించి ప్రజలకు, వ్యాపారస్తులకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే వారిపైన చర్యలు తీసుకోవాల్సిన ట్రాఫిక్ అధికారులు పట్టించుకోవడం పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ట్రాఫిక్ ఉన్నతాధికారి స్పందించి నగరంలోని ఆటోల విచ్చలవిడిగా పార్కింగ్ పై చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తాం

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్యాల ప్రకాష్

**భీమదేవరపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ పిలుపునిచ్చారు. బుధవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 26న భారత రాజ్యాంగ దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ వాదులు మేధావులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రపంచం గర్వించదగ్గ భారత రాజ్యాంగం నిరినమంచి తన జీవితాన్ని త్యాగం చేసి తన కుటుంబాన్ని పూర్తిస్థాయిలో కోల్పోయిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు కలిగిన పరులు అందరూ భారతరాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించుకని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కన్నె సుధాకర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి మాదుగుల సంపత్ వెల్దుర్తి మండల కో ఆప్షన్ సభ్యులు కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్‌లో పారిశుధ్య పనులను పరిశీలించిన స్థానిక కార్పోరేటర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



గ్రేటర్ వరంగల్ మహానగరం 24వ డివిజన్ కార్పోరేటర్ ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్ డివిజన్‌లోని డ్రైనేజీ కాలువలు, శానిటేషన్ పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరిది అధికారి, సానిటేషన్ సిబ్బందితో కలిసి పరసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు, వాతావరణ మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు ప్రభవిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున డివిజన్ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని బల్దియా సానిటరీ ఇన్స్పెక్టర్‌కు సూచించారు. స్థానిక కార్పోరేటర్ సూచనల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్‌జవాన్ శానిటరీ సిబ్బంది పారిశుధ్య కార్మికులతో మట్టేవాడ, ఎల్లం బజార్, చమాన్ పరిసర ప్రాంతాల్లో రోడ్ల పక్కన చెత్త కుప్పలను, డ్రైనేజీ కాలువలులో నిలిచి ఉన్న వ్యర్థాలను తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య కార్మికులు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరి కేసీఆర్

### నా జీవితం ప్రజా సేవకు అంకితం

### ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

### వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



తెలంగాణ చరిత్రలో ఆరు దశాబ్దాల పోరాటంలో కేసీఆర్ సాగించిన ఉద్యమమే కీలకం. తెలంగాణ ఉద్యమానికి చరిత్రలో స్థానం కల్పించిన మహానీయుడని, ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ తెచ్చిన మహాగొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఉద్యమం కోసం తెలంగాణ వచ్చేదాక ఎత్తిన జెండా దించక ఉద్యమాన్ని తన భుజ స్కందాలపై వేసుకొని ఎన్ని అవమనాలు పొందారో, అనుభవించిన నాలాంటి ఉద్యమకారులకే తెలుసు. పిడికిలి బిగించి తెలంగాణ జెండాను ఎజెండాగా అందరినీ ఒక తాటిపై తీసుకొచ్చి ఉద్యమాన్ని నడిపించిన నా లాంటి ఉద్యమకారులకే తెలుసు. పిడికిలి బిగించి తెలంగాణ జెండాను ఎజెండాగా అందరినీ ఒక తాటిపై తీసుకొచ్చి ఉద్యమాన్ని నడిపించిన అలసిపోలేదని, తెలంగాణ సాధించేవరకు వెనుతిరిగి చూడని మహాగొప్ప మనిషి అని కొనియాడారు. పట్టిన పట్టు వదలకుండా పద్నాలుగేళ్లపాటు నిర్విరామంగా ఉద్యమం సాగించిన ఏకైక నాయకుడు కేసీఆర్‌అని, ఆయన నేతృత్వంలోనే తెలంగాణను సాధించుకున్నామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాకముఖ్యంగా విద్యా, వైద్య రంగాల్లో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అంతే కాకుండా ప్రస్తుతం తెలంగాణలో వైద్య విప్లవం కొనసాగుతోందని ఆయన అన్నారు. తెలంగాణ చరిత్ర మలుపు తిప్పిన నాయకుడు, తెలంగాణ తలరాత మారుస్తున్న నాయకుడు కేసీఆర్ అని గోసపడ్డ తెలంగాణ ఆనందాన్ని నింపిన నాయకుడు కేసీఆర్. వందకు పైగా పథకాలు అమలు ఒక్క తెలంగాణలోనే ఒకప్పుడు వైద్య విద్య ఎంతో గగనం. ఇప్పుడు జిల్లాకో వైద్య కళాశాల, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి వస్తోంది. కరోనా సమయంలో అత్యుత్తమ ఆరోగ్య సేవలను అందించిన రాష్ట్ర తెలంగాణ రాష్టం అని, కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సాయుధ పోరాటంలో నేను కూడా భాగస్వాముడైనందుకు ఎంతో గర్వపడుతున్నానని ఆయన తెలిపారు. సంక్షేమ పాలన అంటేనే కేసీఆర్ అతి తక్కువ సమయంలో ఎంతో అభివృద్ధి కళ్లముందరే కనబడుతుంటే కొన్ని పార్టీలు పసలేని ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ బాటలోనే నడిచి, ఆయన నాయకత్వంలో ఊపిరి ఉన్నంతవరకు టీఆర్‌ఎస్ పార్టీకి విధేయుడుగా, అభివృద్ధికి చిరునామాగా, ప్రజలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యంగా ఎంచుకున్నానని అంతే కాకుండా ప్రజాక్షేత్రంలో ఒక గొప్ప నాయకుడుగా గుర్తింపు పొందడమే తన జీవిత ఆశయమని ఆయన తెలిపారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**

ముల్కనూర్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు బీఎస్పీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అంబేద్కర్ కూడలి వద్ద బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవణ్ కుమార్ వేడులకలో బీఎస్పీ కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ పులి నీరజ నియోజకవరగన ఈసీ మెంబర్ బొల్లంపల్లి రాజు మండల కన్వీనర్ తాడూరు చిరంజీవి నియోజకవర్గ నాయకులైన నడిగోటి నరేష్ ఆడేపల్లి ప్రమీల సంచు లక్ష్మణ్ జన్నారపు సంపత్ కుమార్ మంద బిక్షపతి మాడుగుల మోహన్ రాజయ్య శ్రీనివాస్ మల్లేశం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వడివడిగా ప్రారంభిస్తున్న వరిధాన్య కొనుగోలు కేంద్రాలు



**సంగెం, నవంబర్ 23, ప్రభాతవార్త**

సంగెం మండలంలో ముమ్మరంగా వరికోతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎలాంటి జాప్యం లేకుండా అంతే వేగంగా వడివడిగా మండల ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడసుదర్శన్ రెడ్డి, మండల రైతు సమమితి అధ్యక్షులు, కందకట్ల నరహరి కలిసి వరిధాన్య కొనుగోలు కేంద్రాలను, ప్రారంభిస్తున్నారు. దీనితో ప్రైవేటు దళారులకు గింజ దొరకక ముచ్చెమటలు పడుతున్నాయి. రైతులు దళారులు చుట్టూ తిరగకుండా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ కళావతి, జడ్పీటీసీ గూఢసుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు తొందరపడి ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని విక్రయించవద్దని నేటితో త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించామని మిగతా కేంద్రాలను కూడా ప్రారంభిస్తామని ధాన్యాన్ని నిమ్ములేకుండా ఎండనివ్వాలని నాణ్యతమైన ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. జడ్పీటీసీ మాట్లాడుతూ రైతులు తమ భూ పత్రాలు ఆధార్‌లతోపాటు ఏఈఓ నుంచి ధృవీకరణ పత్రము తీసుకొని వారికి కల్పించిన తేది ప్రకారం మాత్రమే ధాన్యాన్ని తీసుకురావాలని అనవసర సమయాల్లో తీసుకువచ్చి రైతులు ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధనయక్షులు కందకట్ల నరహరీ స్థానిక సొసైటీ చైర్మన్ బొమ్మగాని వెంకటేశ్వర్లు సర్పంచ్‌లు ఇండ్ల రవి కుమార్ కడారి మోహన్, ఎంపీటీసీ బొమ్మపావని యుగేందర్, వైస్ చైర్మన్ కుక్కల రవి, ఉపసర్పంచులు బండి రాధిక, కవిత, ఓదెలు, టీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు, వి. కుమారస్వామి, మాజీ వైస్ చైర్మన్ వల్లెపు మల్లేశం, మాజీ ఎంపీటీసీ బానోతు బాలు నాయక్, ఏఈఓ సమత, డైరెక్టర్లు, రైతులు తదితర మహిళ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీల ఎంపిక

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త**



కొత్తకొండలో జిల్లా సబ్ జూనియర్స్ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 25న మండల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి కమలాపూర్ ఎల్కతుర్తి మండలాల జూనియర్ బాల బాలికల ఎంపిక కొత్తకొండ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో క్రీడాకారుల ఎంపీక జరుగుతుందని పాల్గొనే బాలబాలికలు 55 కిలోల బరువు 2005 డిసెంబర్ 31లోపు జన్మించిన వారే ఉండవలెనని తెలిపారు. ప్రతీ క్రీడాకారుడు ఆధార్ కార్డుతోపాటు కబడ్డీ యూనిఫామ్ కిట్ ధరించాలన్నారు. ఈ కబడ్డీపోటీలకు భీమదేవరపల్లి జోన్ సెక్రటరీ పి.సునీల్ కుమార్ గౌరవాధ్యక్షులు ఎస్ రవీందర్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి కరుణాకర్ వెంకన్న నక్క కృష్ణ మండల అసోసియేషన్ సభ్యులు మధుకర్ స్వామి విజయ్ శ్రీకాంత్‌ల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.

# దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**జనగామ టౌన్, నవంబరు23 ప్రభాతవార్త :** దివ్యాంగులు అన్నిరంగాలలో రాణించాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియంలో బుధవారం నిర్వహించిన ఆటపోటీలను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తోకలిసి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు అన్నిరంగాలలో రాణించాలని అందుకు ప్రభుత్వం అనేక పథకాలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. దివ్యాంగులు మనోధైర్యంతో సగర్వంగా అన్ని రంగాలలో ఉండేందుకు వారికి వివిధ రకాల రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని అన్నారు. దళితబంధులో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తామని ఆయన తెలిపారు. గత సంవత్సరం నిర్వహించినపోటీల్లో జిల్లాకు ఏడుపథకాలు వచ్చాయని, ఈసారి 15పథకాలు తేవాలని అందుకు జిల్లాలోని దివ్యాంగులు ఈ ఆటల పోటీలో ప్రతిభ కనబర్చాలని ఆయన అన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ దివ్యాంగులు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు పథకాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. వారి యొక్క గ్రీవెన్స్‌లను నెలల 15రోజులకోసారి పరిష్కరించడం కోసం ప్రత్యేక గ్రీవెన్స్‌డేను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగులు ఈ క్రీడాపోటీలలో



ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ కోరారు. బుధవారం అంధులకు రన్నింగ్, షార్ట్‌పుట్, చెస్, జావెలిన్‌త్రో, బదీరులకు రన్నింగ్, షాట్‌పుట్, క్యారం, చెస్, శారీరక వికలాంగులకు రన్నింగ్, చెస్, షాట్‌పుట్, ట్రైసైకిల్ రేస్, జావెలిన్ త్రో, బుద్ధిమాంద్యం వారికి రన్నింగ్, చెస్, షాట్‌పుట్ తదితర ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని దివ్యాంగులు అధికసంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, జిల్లా వెల్ఫేర్ అధికారిని జయంతి, వికలాంగుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విధ్వంసాన్ని ఆపండి

**- సీపీఎం నాయకుల డిమాండ్**

**రఘునాథపల్లి, నవంబరు23 ప్రభాతవార్త :** రఘునాథపల్లి-స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల రెవెన్యూపరిధిలోని మీదికొండ-అశ్వరావుపల్లి గ్రామాలకు అనుకుని ఉన్న పురాతన మట్టిగుట్టలను ప్రైవేటు భూమి అనే పేరుతో కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి చదునుచేసే ఉద్దేశంతో పెద్దపెద్ద జేసీబీ మిషన్లతో మట్టిగుట్టలను తొలుస్తున్నారని ఆ చరనయలను ఆపాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు మాట్లాడుతూ మట్టిగుట్టలను తొలుస్తు ఉండడంతో ఆ గట్టుకున్న చెట్లతోపాటు మట్టి ఇతరాలు అన్ని ధ్వంసమవుతున్నాయని, దీనివల్ల ప్రకృతి సమతౌల్యత దెబ్బతినడమే కాకుండా గుట్టలో పెరిగే వన్యప్రాణులకు ప్రమాదం ఉందన్నారు గుట్టపై గొర్రెలు, మేకలు మేపుకునే కుటుంబాలకు నేడు ఆధారం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ప్రజల ఆందోళనమేరకు పార్టీ మండల కమిటీ నాయకత్వం ధ్వంసం అవుతున్న గుట్టలను పరిశీలించడానికి బృందంగా వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. జిల్లా ఫారెస్ట్ అధికారులను అడిగితే కలెక్టర్ దృష్టిలో విషయం ఉన్నదని, కలెక్టర్‌సూచన మేరకే జిల్లా ఏడీ సర్వేయర్‌తో



బౌండరీలు నిర్ణయించడం జరిగిందని, అందంగా ప్రైవేటు భూమి అంటున్నారన్నారు. మరైతే గతంలో గుట్టచుట్టూ ప్రైవేటు భూములలో ట్రెంచ్ ఎందుకు కొట్టినట్లు తెలుపాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా మైనింగ్ అధికారులు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన జరిపి ప్రజల అనుమానాలను నివృత్తిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎలాంటి స్పందన లేకపోతే ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, నాయకులు కడారి అయిలయ్య, అంజనేయులు, నర్సయ్య, జి.గట్టయ్య, పి.లవకుమార్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థికసాయం



**జఫర్‌గడ్, నవంబరు23 ప్రభాతవార్త :** మండలంలోని పలుగ్రామాల్లో మృతిచెందిన కుటుంబాలను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా మండలకేంద్రానికి చెందిన అరుకాల యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు సాయంగా అందించారు. షాపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి విజయేందర్ గౌడ్, సూరారం గ్రామానికిచెందిన కత్తెరపల్లి రాజయ్య మృతిచెందడంతో వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందచేశారు. అనంతరం మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అన్నివిధాలుగా ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి, వైస్ ఎంపీఈప కొడారి కనకయ్య, వైస్ ఎంపీటీసీ జ్యోతి రజిత, యాకయ్య, మొగిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్, పెంతల రాజ్‌కుమార్, స్థానిక గ్రామ రైతు కోఆర్డినేటర్ కన్న సోమశేఖర్, గ్రామశాఖ అధ్యక్షులు కుల్లరాజు, సింగారపు శ్రీధర్, సాగరం గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్జిరాజు, నాయకులు పాల్గొన్నారు.

# గబ్బెట గ్రామంలో కార్డెన్‌సెర్చ్

**రఘునాథపల్లి, నవంబరు23 ప్రభాతవార్త :** మండలంలోని గబ్బెట గ్రామంలో బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం




స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో కమ్యునిటీ పోలీసింగ్ (కార్డెన్‌సెర్చ్) నిర్వహించారు. గబ్బెట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ జిట్టబోయిన రాజు అధ్యక్షత వహించగా ఏసీపీ డి.రఘుచందర్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దని మద్యంసేవించి హెల్మెట్ ధరించకుండా నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడపరాదని, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులపట్ల పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా ప్రజలు 100డయల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐలు ఆర్.సంతోష్, రాఘవేందర్, ఎస్ఐలు వీరేందర్, వినయ్‌కుమార్, ప్రవీణ్, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



### వాసునాయక్‌ను పరామర్శించిన బంజారా రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌నాయక్



**జనగామ టౌన్, నవంబరు23 ప్రభాతవార్త :** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం (ఏఐబిఎస్ఎస్) జనగామ జిల్లా అధ్యక్షులు భూక్య వాసునాయక్ తల్లి ఇటీవల పరమపదించగా వారి కుటుంబాన్ని బుధవారం ట్రైకార్ చైర్మన్, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రాంచందర్‌నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (రాష్ట్ర కోఆరినడనేటర్) కేతావత్ సోమ్లా నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈసందర్భంగా తల్లిగారి ఆత్మకు శాంతిచేకూరాలని వారికి ధైర్యంచెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు మూడ లక్ష్మణ్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అజ్మీరస్వామినాయక్, రెండవ వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనితా బిక్కోజీ,ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు లకావత్ నరేష్‌నాయక్, ఏఐబీఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు హరిలాల్‌నాయక్, జిల్లా నాయకులు ధరావత్ నాగేందర్‌నాయక్, కిమానాయక్, భూక్య శివరాంనాయక్,గుగులోతు భాస్కర్‌నాయక్, నర్మెట మాజీ వైస్ ఎంపీపీ కొర్ర శ్రీనునాయక్, మాజీ సర్పంచ్‌లు ధరావత్ జానూ నాయక్, భూక్య మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అథ్లెటిక్స్‌పోటీలకు పాలకుర్తి పాఠశాల విద్యార్థుల ఎంపిక



**పాలకుర్తి, నవంబరు23 ప్రభాతవార్త :** బీహార్‌లోని పాట్నాలో వచ్చే ఏడాది జనవరి 12నుంచి 14తేదీలలో జరిగే నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు అదేవిధంగా డిసెంబరు 5,6తేదీలలో జరిగే 8వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలకు పాలకుర్తి ఉన్నతపాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్‌ఎం శోభారాణి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం జనగామలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పరుగుపందెంలో రిషిత, అమ్ములు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గాయత్రి, రజనిలు ఎంపికయ్యారని ఆమె చెప్పారు. విద్యార్థులు నేషనల్ పోటీలకు ఎంపిక కావడం చాలా గర్వకారణమని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. ఎంపికైన విద్యార్థులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, వాసుదేవరావు, బలరాం, ఉప్పలయ్య, దీప, నాగయ్య, రవి, విజయ్‌కుమారి పాల్గొన్నారు.

### జాతీయస్థాయి అథ్లెటిక్స్‌పోటీలకు ఇప్పగూడెం పాఠశాల విద్యార్థి

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు23 ప్రభాతవార్త :** ఈనెల 22న జనగామ జిల్లాకేంద్రంలోని మినీస్టేడియం ధర్మకంచలో జరిగిన 16సంవత్సరాల బాలుర అథ్లెటిక్స్ విభాగంలో ఇప్పగూడెం గ్రామ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కావటిరాజు వందమీటర్లు, రెండువందల మీటర్లు పరుగుపందెంలో మొదటిస్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. రాజు 2023, జనవరి 12,13,14తేదీలలో బీహార్‌లో రాష్ట్రంలోని పాట్నాలోజరిగే నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ మీట్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటాడు. ఈసందర్భంగా బుధవారం కావటి రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రఘుజీ, ఎస్ఎంసీ చైర్మన్ వారాల రాజు, ఉపాధ్యాయులు శ్రీని వాసులు, పీఈటీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, రాగమణి, ప్రసాద్, ఎన్ఆర్. మౌళి, శ్రీనివాస్, వాణి, విజయశ్రీ, లావణ్య, కిరణ్, ఝాన్సీ, రమాదేవి అభినందనలు తెలిపారు.



# ఉపాధి చూపాలని బొగ్గు లారీలను అడ్డుకున్న హమాలీలు

## -న్యాయం చేయాలని

## రోడ్డుపై బైఠాయింపు



*మల్హర్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచ్ల ఓసిపి నుంచి చెల్పూర్ జెన్‌కోకు బొగ్గును సరఫరా చేస్తున్న లారీలను బుధవారం తాడిచర్ల గ్రామానికి చెందిన పలువురు హమాలీలు అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అనేక సంవత్సరాలుగా హమాలీ కార్మికులుగా జీవనం సాగిస్తున్న తమకు టియస్ జెన్‌కో ఉపరితల బొగ్గు క్రింద వ్యవసాయ భూములు కోల్పోయి పని దొరకడం లేదని ఉపాధి కరువై తమ కుటుంబాలు వీధిన పడ్డాయని అనేక సార్లు తమను ఆదుకుని ఉపాధి చూపించాలని వినతిపత్రాలు, ఆందోళనలు నిర్వహించిన తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు లారీల ట్రాన్స్‌పోర్ట్ యాజమానులు తమకు బొగ్గు లారీలపై బొగ్గును నేర్పి పట్టా(కవర్స్) కప్పే పని కల్పించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేసి ఉపాధి చూపే వరకు ఆందోళన కొనసాగిస్తామని గంట పాటు ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, ఏఎస్ఐ కుమారస్వామి చేరుకొని ట్రాన్స్‌పోర్ట్ యజమానులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వాంతించారు. ఈకార్యక్రమంలో హమాలీలు చాట్లపెల్లి శ్రీనివాస్, కుమ్మరి శ్రీను, బండారి మల్లయ్య, తుంగపెల్లి సుమన్, కుర్రి రాజయ్య, జంజెర్ల సారంగు, మహేందర్, సమ్మయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి షర్మిలకు లేదు

### -పాదయాత్రలో వైయస్సార్‌పై ఉన్న

### అభిమానాన్ని లేకుండా చేస్తుంది

### -గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు

### పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

*గణపురం, నవంబర్ 23, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని, టిఆర్ఎస్ పార్టీని విమర్శించే స్థాయి వైయస్ షర్మిలకు లేదని జిల్లా గండ్ర యువసేన అధ్యక్షుడు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. షర్మిల పాదయాత్ర సందర్భంగా భూపాలపల్లిలో ప్రభుత్వంపై, పార్టీపై, ఎమ్మెల్యేపై చేసిన విమర్శలను వారు ఖండించారు. రానున్న ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గం అగ్రస్థానంలో ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎమ్మెల్యే ఒక విజన్‌తో ముందుకు వెళ్తున్నారని, కుటుంబ పాలన గురించి మాట్లాడే ముందు ఎవరి స్థాయి ఏందో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

*పలిమెల, నవంబర్ 23, ప్రభాతవార్త*



బిఎస్‌పి ఆధ్వర్యంలో పలిమెల మండల యూత్ కన్వీనర్ జనగామ ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బౌతు రామ్ వెంకటేష్, కుమార్, కల్లుగిరి నగేష్, నితిన్, టి.నర్సింగరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో మల్లారం చిన్న చెరువు

### -పట్టించుకోని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు

*మల్హర్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త*



కబ్జా కోరల్లో మల్లారం చిన్నచెరువు చిక్కుకుంది. మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువును కొందరు అక్రమార్కులు కబ్జాచేసేందుకు యత్నిస్తున్నారు. ట్రాక్టర్‌ల సహాయంతో పెద్ద పెద్ద దట్టాలు పోస్తూ పట్టపగలే రెచ్చిపోతున్నారు. కబాన.దారులు ఇంతలా రెచ్చిపోతున్న సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాకోరల నుంచి మల్లారం చిన్నచెరువును కాపాడాలని లేకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయకట్టు రైతులు హెచ్చరిస్తున్నారు.

## నేడు మండలంలో షర్మిల పర్యటన

*గణపురం, నవంబర్ 23, ప్రభాతవార్త*



నేడు మండలంలో వేయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల పర్యటించనున్నట్లు వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ తెలిపారు. మండలం లో గురువారం మాధవరాపుల్లి, బొబ్బిలోని పల్లి, బస్వరాజుపల్లి, ధర్మారావుపేట, గణపురం గ్రామాలలో షర్మిల పర్యటించనున్నట్లు తెలిపారు. వైయస్సార్ తెలంగాణ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కిషన్ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు భూపెల్లి రాజు పరామర్శ

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*



మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన చిర్ర సురేష్, కటుకు సతీష్ మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈపరామర్శలో వారితో పాటు అయిలి రాజబాపు, బోడ ఏడుకొండలు, సుమన్, మహేష్, రాజేందర్, మధూకర్, సుధాకర్, రాజయ్య, సాగర్, సమ్మయ్య, శివ, ఒందయ్య తదితరులు ఉన్నారు.

## పశువులకు ముద్దచర్మ వ్యాధి వ్యాక్సినేషన్

### -గండికామారంలో 305 పశువులకు వ్యాక్సినేషన్

*మహముత్తారం, నవంబర్ 23, ప్రభాతవార్త*

మహముత్తారం మండలంలోని గండికామారం గ్రామంలో బుధవారం పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ముద్దచర్మ వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్‌ను నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలోని 305 పశువులకు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్‌ను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నేరేళ్ల రమ, పశు వైద్యాధికారి డా.వెంకటేష్, శ్రీనివాస్, రమేష్, సారయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

*మల్హర్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త*



బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను బిఎస్‌పి శ్రేణులు బుధవారం మండలంలోని కొయ్యూర్‌లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. మంథని బిఎస్‌పి ఇంచార్జ్ రాజన్న, నియోజకవర్గ అధ్యక్షుడు రాకేష్, కిషన్, పలిమెల, కాటారం కన్వీనర్‌లు బొడ్డు రాజబాబు, ఎండి మౌలానా, బిఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

## వల్లెంకుంట అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

*మల్హర్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని వల్లెంకుంట అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు సామూహికంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు సామూహికంగా పలక బలపం పట్టించి అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడీ టీచర్లు సుగుణ, స్వప్న, ఏఎన్ఎంలు ఇస్తార్, సుజాత, ఆశావర్కర్‌లు శైలజ, ఉమా, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నేరస్తులకు శిక్ష పడేవిధంగా పనిచేయాలి

*భూపాలపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త*

సమగ్ర దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడేలా జిల్లా పోలీసులు పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జే సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ, సీఐ, ఎస్ఐలతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను యుఐ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించుటకు కృషి చేయాలన్నారు. మహిళల పట్ల జరిగే నేరాలలో పకడ్బందిగా విచారణ చేసి నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అలాగే ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని పకడ్బందిగా విచారణ చేపట్టాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరం ద్వారా నగదును కోల్పోతే 1930 నెంబర్‌కు సమాచారం అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, కాటారం, భూపాలపల్లి డీఎస్పీలు ఏ రాములు, జి రామ్మోహన్‌రెడ్డి, వర్టీకల్ డీఎస్పీ కిషోర్‌కుమార్, డిపిఓ సోఫియా సుల్తాన, ఇన్స్‌పెక్టర్‌లు రాజిరెడ్డి, పెద్దన్నకుమార్, వాసుదేవరావు, అజయ్, జితేందర్‌రెడ్డి, జానీ నర్సింహులు, కిరణ్, వెంకట్, రంజిత్‌రావు, సతీష్, సంతోష్ పాల్గొన్నారు.




## కార్పోరేషన్ రుణాలు అందజేయాలి

*భూపాలపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి ఎస్‌బిఐ పరిధిలో పెండింగ్‌లో గల ఎస్సీ, ఎస్టీ రుణాలను మంజూరు చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోతన సంతోష్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్‌బిఐ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఎస్‌బిఐ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ రుణాలను త్వరిత గతిన విడుదల చేయాలని కోరారు. అలాగే రైతులకు సకాలంలో వ్యవసాయ రుణాలు, నిరుద్యోగులకు ఉపాధికల్పన కోసం ముద్ర రుణాలు అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని కోరారు.


## ఈనెల 26న జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

*భూపాలపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త*

ఈనెల 26న సబ్ జూనియర్, నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించటం జరుగతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లేటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఈ ఎంపిక పోటీలలో ఉదయం 10 గంటలకు జనన ధృవీకరణ పత్రంతో హాజరు కావాలని కోరారు. బాల బాలికలు8,10,12,14 ఏళ్లలోపు, నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్ మీట్‌కు 14,16 సంవత్సరాల లోపు బాల బాలికలు హాజరు కావాలని అత్యంత ప్రతిభ కనబరచిన వారు గచ్చిబౌలిలో డిసెంబర్ 5,6 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు పంపటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 26న హాజరు కావాలని కోరారు.

## ఎఫ్‌ఎఫ్‌సి పనుల పురోగతిని పరిశీలించిన సిఈఓ

*మహాముత్తారం, నవంబర్ 23, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలో ఎఫ్‌ఎఫ్‌సి నిధుల ద్వారా మం.ఊరైన పనుల పురోగతిని బుధవారం జెడ్పీ సిఈఓ రఘువరణ్ సందర్శించి పరిశీలించారు. జెడ్పీ నిధుల ద్వారా మంజూరైన ఎఫ్‌ఎఫ్‌సి పనుల పురోగతిని పరిశీలించి సింగారంలో కొనసాగుతున్న ఎఫ్‌ఎఫ్‌సి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని వారు ఆదేశించారు. వారివెంట ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రవీణ్ కుమార్ 55వ జన్మదిన వేడుకలు

*కాటారం, నవంబర్ 23, ప్రభాతవార్త*

బిఎస్‌పి కాటారం మండల కన్వీనర్స్ బొడ్డు రాజబబు, ఎండి మౌలానా ఆధ్వర్యంలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ 55వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, డివిజన్ కన్వీన్ కందుగుల రాజన్న, డివిజన్ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్ హజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం డివిజన్ అధ్యక్షుడు కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు మెట్టు పురుషోత్తం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయిబాబా జన్మదినం సందర్భంగా అన్నదానం

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆద్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 97వ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎస్ఓటుజిఎం విజయప్రసాద్ హాజరై పతాక ఆవిష్కరణ చేసి అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు 600 మంది భక్తులు హాజరు కాగా ప్రపంచ వ్యాప్తంగా శ్రీ సత్యసాయి సంస్థలు అందిస్తున్న ఆద్యాత్మిక, విద్య, వైద్య సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సాయంత్రం మందిరంలో భక్తుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నట్లు జిల్లా అద్యక్షుడు సిహెచ్ మల్లారెడ్డి తెలిపారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకే కళా ఉత్సవాలు

*భూపాలపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త*

విద్యార్థులలో గల సృజనాత్మకతలను వెలికితీసేందుకు కళా ఉత్సవాలు దోహదం చేస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్ అన్నారు. జిల్లా కార్యాలయం ఆవరణలో బుధవారం డీఈఓ రాజేందర్ అద్యక్షతన కళా ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు జానపద , చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 9 నుండి 12వ తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్ధి దశ నుండి వారిని ప్రోత్సహించటం కోసం ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కరుణాకర్, శ్రీధర్, కుసుమ క్రిష్ణమోహన్, సుమన్, శ్రీకాంత్, సురేష్ పాల్గొన్నారు.



# అధికారులందరూ అభివృద్ధికి తోడ్పడాలి

**-ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి.**

*టేకుమట్ల, నవంబర్ 23, ప్రభాతవార్త*

అధికారులందరూ సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి తోడ్పడానికి స్థానిక ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అనిత అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శులతో జరిగిన సమీక్ష సమావేశానికి ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటిన చెట్లకు తప్పనిసరిగా ట్యాంకర్ ద్వారా నీరు అందించాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలలో పెంచుతున్న మొక్కలను గ్రామ పంచాయితీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలా కార్యదర్శులు చూడాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు అందరూ పని చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ ఏపిఓ మాధవి టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్ జూనియర్ అసిస్టెంట్ రామ్మూర్తి వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వెలిశాల ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన

*టేకుమట్ల, నవంబర్ 23, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో టేకుమట్ల పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో సైబర్ నేరలపై నిర వ్యహించిన అవగాహన సదస్సులో నిర్వహించారు. బుధవారం టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో సైబర్ నేరలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఉమెన్ కానిస్టేబుల్ హర్షిత రెడ్డి మట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఆన్లైనఖ యాప్లు సోషల్ నెట్వర్క్ యాప్ స, డెబిట్ క్రెడిట్ కార్డులలో అనేక మోసాలు సంభవిస్తున్నాయని అట్టి యాప్‌ల ద్వారా వచ్చిన ఓటిపితో మోసాలు జరుగుతున్నాయని, అనేక ఫేక్ వీడియో కాల్స్‌తో ప్రజలను ఇబ్బంది పెట్టే ముఠాలు అనేకం తయారయ్యాయని, అట్టి విషయంలో విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ ప్రాంత యవకులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సైబర్ నేరం సంభవిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఉమెన్ కానిస్టేబుల్ హర్షితరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇంతియాజుద్దిన్, కానిస్టేబుల్ మహేందర్ ఉమెన్ కానిస్టేబుల్ రంజిత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యారు ్థలు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలు పడే ప్రమాదం పొంచి ఉంది



*దంతాలపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:*

గత రెండు రోజుల నుండి వాతావారణం చల్లగా ఉండి మబ్బులు కమ్ముకొస్తున్నాయని వర్షాలు పడే ప్రమాదమున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాను, అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బంది పడే అవకాశముందని, వెంటనే ప్రభుత్వాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు నష్టం చేకూరకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సందెళ్ల శ్రీనివాస్, తాడ పూర్ణచందర్ రెడ్డి, దాసరి మురళి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో విధులు నిర్వహించాలి



*మరిపెడ, నవంబర్ 23, ప్రభాతవార్త:*

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు విధులను అంకిత భావంతో నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రాజెక్టు సిడిపివో శిరీష అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలులో ప్రాజెక్టు పరిధిలోని మరిపెడ, నర్సింహులపేట, చిన్నగూడూరు, దంతాలపల్లి మండలంలోని అంగన్వాడీ టీచర్లకు పోషన్ ట్రాకర్ యాప్‌పై ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పోషకాహారాలన్నింటినీ గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు పంపిణీ చేసే సమతుల్య ఆహారాన్ని చరవాణిలో నమోదు చేయాలన్నారు. టీచర్లు, సిబ్బందులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మ, కె. విజయ, విజయ, వై. విజయ, సుధ, ఐసిడిఎస్ సిబ్బంది నవీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ, నవంబర్ 23, ప్రభాతవార్త:*

అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్. ప్రేమలత బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 18 సం॥ల నుండి 30 సం॥ల లోపు వయస్సు ఉన్నవారు అన్ని కోర్సులు అర్హులేనన్నారు. ప్రదయ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత శిక్షణతో పాటు, హాస్టల్ సౌకర్యం కలదన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26న ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 3 గం॥ల వరకు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని కోరారు.

## అటవీ సంరక్షణ నియమాలను ఉపసంహరించుకోవాలి

*గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:*

అటవి సంపదను బహుళజాతి కార్పోరేట్ సంస్థలకు అప్పచెప్పాలనే కుట్రలో భాగంగా తీసుకరానున్న అటవీసంరక్షణ నియమాలు 2022ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చేబడ్జెట్‌లో ఆమోదింపచేయాలని ప్రభుత్వం చూస్తుందని, దీనివలన గిరిజనుల హక్కులను కాలరాసే విధానాన్ని వ్యతిరేకిస్తు ఈనెల26న హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ముందు ప్రదర్శన నిర్వహించి, వినతిపత్రం అందిస్తామని ఈకార్యక్రమానికి పోడుసాగురైతులు, రైతులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి కొనుగోలు చేయాలని, పోడును సాగుచేసుకుంటున్న రైతులందరికి పట్టాలు అందించాలని, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేటీకరణ చేయడాన్ని వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మాళోత్ మానియా, వాంకుడోత్ చిన్న, మూడుచిన్న, కిషన్, మంగిలాల్, కృష్ణ, తదితరులున్నారు.

## రైతు కుటుంబాలకు బీమాచెక్కులు అందజేత



*గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:*

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మండల పరిధికి చెందిన రుణ గ్రహీతలు ఇటివల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం స్థానిక సొసైటి కార్యాలయంలో సొసైటీ ఉపాద్యక్షులు గంగావత్‌ల లక్ష్మణ్‌నాయక్, డైరక్టర్లతో కలిసి సొసైటి అద్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్ మృతుల కుటుంబాలకు భీమా చెక్కులను అందజేశారు. గార్ల మండ చిన్నవెంకన్న, రాముతండా బాణోత్ కోటేష్, రాంపురం సిరిమర్తి ఉప్పలయ్య, మద్దివంచ దూపాటి అంజయ్య, చెరుకుపల్లి రాంమ్మూర్తి, గోపాలపురం జడ వెంకటేశ్వర్లు, పోచారం బాల్ని అంజయ్య, మంగళితండా కురసం బుచ్చమ్మ,లు అనారోగ్యంతో ఇటివల మృతిచెందగా ఎనిమిది మంది రుణగ్రహీత రైతులకు ఒక్కొక్క కుటుంబానికి 50వేల రూపాయల చెక్కులను నామిని కుటుంబ సభ్యులకు అందించారు. ఈకార్యక్రమంలో సొసైటి ఉపాద్యాక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సంఘం డైరక్టర్లు నాదేండ్ల శ్రీనివాసరావు, పతంగి సత్యనారాయణ, సంఘం సిఈఓ సింగు వెంకటేశ్వర్లు, రైతులు యలమకంటి వెంకన్న, బీరవెల్లి సంజీవరెడ్డి, మండల శ్రీను, తదితరులున్నారు.

## రోగులకు పండ్లు పంపిణి



*గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:*

బిఎస్పి పార్టి రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినాన్ని పార్టి మండల అద్యక్షులు అజ్మీర వెంకన్న ఆద్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వైద్యసిబ్బందితో కలిసి రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యంలో రాష్ట్రంలో బిఎస్పి పాలన వస్తే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సమన్యాయం జరగడమే కాక ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. మండల పరిధిలో పార్టి బలోపేతానికి కార్యకర్తల సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గుగులోత్ సంపత్, బాణోత్ సంపత్, ఇస్లావత్ కిరణ్‌కుమార్, చంటి, భావ్‌సింగ్, రామ్‌కుమార్, పృధ్వి, తదితరులున్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయండి

*గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:*



స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం మండల కాంగ్రెస్‌పార్టి నిర్వహించ తలపెట్టిన నిరసన దర్నాలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు కోరారు. బుధవారం మాట్లాడుతు రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం ప్రజలకుఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రపార్టి పిలుపులో భాగంగా నిర్వహించే నరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు, సర్పంచ్, ఎంపిటిసి,లు మహిళా నాయకులు, యూత్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, మండల మహిళా అద్యక్షురాలు గంగా, నాయకులు విఠల్, భీముడు, తదితరులున్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

*గార్ల, నవంబర్23 ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మండల పరిధి బాలాజీతండాకు చెందిన బాధితుడు వీరన్నకు 20వేల రూపాయల సిఎం రిలీఫ్ చెక్కును శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ బాలాజీతండా సర్పంచ్ రత్నావత్ శంకర్‌తో కలిసి అందజేశారు. రోగాలభారిన పడి మెరుగైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఒక వరంగా మారిందన్నారు. నిరుపేదలు సిఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రత్నావత్ శంకర్, బాధితుడు, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## 30న సదరం క్యాంపు

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త:*

జిల్లాలోని దివ్యాంగులు ఈ నెల 30న నిర్వహించే సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 11:30 ని॥లకు సదరం క్యాంపులో కొత్తగా నమోదు చేసుకునేవారు, రెన్యువల్ చేసుకునేవారు మీ సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు.

## సర్వీసు ఉన్న వర్కర్లను పర్మినెంట్ చేయాలి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 23, ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలలో ఎన్నో సంవత్సరాల నుండి వర్కర్లుగా పనిచేస్తున్న వారిని జీవో ప్రకారం పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి నివాసంలో వసతి గృహాలలో పనిచేస్తున్న హాస్టల్ డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలని, పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, కుర్ర మహేష్, పాయ ముత్తయ్య, జలేందర్, వీరన్న, అంబ లక్ష్మి, తాటి సీతారాములు, కుర్ర ఇందిర, పార్వతి, కార్తీక్, యాకమ్మ, భిక్షపతి, రవి, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న వాహనాల వేలంపాట

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 23, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయం, పత్తిపాక రోడ్డు, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఈ నెల 25న వాహనాల వేలంపాట జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బదావత్ కిరణ్ నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ సిఐ రమేష్ చందర్ బుధవారం తెలిపారు. ఇందులో ఆటో, ట్రాలీ ఆటో, ద్విచక్ర వాహనాలు మొత్తం 40 వాహనాలకు వేలంపాట నిర్వహించడం జరుగుతందని ఉదయం 10:30 ని॥లకు వేలంపాటలోఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనాలని కోరారు.

## ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి



*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త:*

అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలను ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ముడుపుగల్ గ్రామంలో రైతులతో కలిసి గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రైతులపై అధికారులు పెట్టిన కేసులను ఎత్తివేయాలని, అటవీశాఖ అధికారుల వేధింపులు, కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతులు పలగాని శ్రీనివాస్, తండ సతీష్, ఎడెల్లి ఎల్లయ్య, తేజావత్ శ్రీనివాస్, జెర్రిపోతుల వెంకన్న, భిక్షపతి, బత్తుల వెంకన్న, జిలకర నర్సయ్య, గుణగంటి శేఖర్, తేజావత్ విజయ్, సూరమ్మ, అప్పయ్య, రవి, ఉప్పలయ్య, వీరన్న, సాయి, సుశీల, పద్మ, పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రజాప్రస్థానం యాత్రను విజయవంతం చేయండి : వైఎస్సార్ తెలంగాణ పార్టీ

**జిల్లా అధ్యక్షురాలు సుజాతమంగిలాల్**



నెల్లికుదురు,నవంబర్ 23,ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం యాత్ర ఈ నెల 29న మహబూబాబాద్ జిల్లా నూతనంగా మండలంగా సిఫారస్ చేయబడిన ఇనుగుర్తి మండలం కట్టుకాలువ తండలోకి ప్రవేశిస్తున్న నేపధ్యంలో దాదాపు 15వేల మంది పార్టీ శ్రేణులు,కార్యకర్తలతో ఘనస్వాగతం ఫలుకడంకోసం అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వైఎస్సార్ టిపి(తెలంగాణ పార్టీ) జిల్లా అధ్యక్షురాలు సుజాతమంగిలాల్ పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన అదినేత్రి వైఎస్ షర్మిలను ఘనంగా స్వాగతించడానికి పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశంలో మాట్లాడుతూ....వైఎస్సార్ కాంగ్రెస్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం యాత్ర మహబూబాబాద్ జిల్లాలో మూడు రోజులపాటు అంటే ఈ నెల 29న జిల్లాలోని ఇనుగుర్తికి చేరుకుని సాయిత్రం 4.30గంటలకు ఇనుగుర్తిలో బహిరంగ సభ ఉంటుందన్నారు.30న నెల్లికుదురు మండల కేంద్రంలో ప్రజలతో మాట ముచ్చట్లు కార్యక్రమం ఉంటుందని,అదే రోజు సాయిత్రం దంతాలపెల్లిలో బహిరంగ సభ ఉంటుందన్నారు.1న తొర్రూరులో బహిరంగ సభను నిర్వహించడటంతో మహబాద్,డోర్నకల్,పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించినట్లు అవుతుందన్నారు.షర్మిల చేపట్టిన 37వందల కిలోమిటర్ల ప్రజాప్రస్థానం యాత్రకు తెలంగాణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్సార్ పాలన షర్మిలతో సాద్యం కానుందన్నారు.రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు,అదినేత్రి వైఎస్ షర్మిల నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు గుగులోతు రామునాయక్,మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ రాములు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు యాకుబ్‌నాయక్,బయ్యారం మండల పార్టీ అధ్యక్షులు దశరధం,కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు ఎండి బషీర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు,నవంబర్ 23,ప్రభాతవార్త



రైతులు ప్రభుత్వం మద్దతు ధరతో కల్పిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న అన్నారు.బుధవారం మండలంలోని రాజులకొత్తపెల్లి,వావిలాల,రావిరాల,శ్రీరామగిరి,మధనతూర్తి గ్రామాల్లో శ్రీరామగిరి సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వైస్ చైర్మెన్ బోజ్యానాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అయా గ్రామాల సర్పంచ్‌లు రావిరాల ఉబ్బని అనీల్,ఎంపిటీసిలు,తెరాస మాజీ మండల అధ్యక్షులు ఆకుల జగ్గయ్య,మార్కెట్ డైరెక్టర్లు,పార్టీ నాయకులు,సిఈఓ గండి వెంకన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమ పథకాలు

పెద్దవంగర,నవంబర్ 23,ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని,అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో బిసి తండకు చెందిన ధారవత్ అమర్‌సింగ్‌కు రూ.25వేల రుపాయల సీయం రీలిఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సహకారంతో మండలం అన్ని వర్గాల సంక్షేమంతో పాటు అభివృద్ధికి నోచుకుందన్నారు.పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం అర్ధిక సహాయం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్,నాయకులు ధారవత్ దేవేందర్‌నాయక్,గద్దల వెంకన్న,భూక్య పాండునాయక్, దంతాలపల్లి ఉపేందర్,సుంకరి అంజయ్య,సీతారాంనాయక్,భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

తొర్రూర్,నవంబర్ 23,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని వెలికట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారుడు దీకొండ రాంచందర్ అనారోగ్యంతో మృతి చెందాడు.బుధవారం తొర్రూర్ ,పెద్దవంగర మండల నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు.ఆత్మవిశ్వాసంతో ఉండాలని ఆ కుటుంబానికి వారు భరోసా ఇచ్చారు. జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘాలకు ప్రభుత్వం చేయూత

నర్సింహులపేట,నవంబర్ 23,ప్రభాతవార్త

రైతు సంఘాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందించడం జరుగుతుందని నాబార్డు సంస్థవారి ఆధ్వర్యంలో పడమటిగూడెం గ్రామంలో రైతులు ఏర్పాటు చేసిన అవగాహాణ సదస్సులో సాయిస్వచ్ఛంధసంస్థ సిఈఓ వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కేంద్రప్రభుత్వం ఆదీనంలో నడుస్తున్న నాబార్డు వారి ఆర్థిక సహాయంతో రైతు సంఘాల అభివృద్ధికి చేయూతను అందిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఈఓ పరశయ్య, పాతూరి మధూకర్‌రెడ్డి రైతులు ప్రభాకర్‌రెడ్డి,భూక్య వీరు ,లింగయ్య, జొన్నగడ్డ వెంకన్న, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, సోమయ్య,ఉ ప్పలయ్య,రవి, యాకయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**అందోళనలో వరిధాన్యం రైతులు**

**మద్దతు ధరకోసం చూస్తే,**

**ఆరబెట్టె పట్టాలకే సరిపోవడం లేదు**

నర్సింహులపేట,నవంబర్ 23,ప్రభాతవార్త

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో మండలంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు పెద్దనాగారం, ఐకేపి ఆధ్వర్యంలో ముంగిమడుగు,వంతుడుపల గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.గత వారం రోజులౌతున్నప్పటికి కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యం రోజు వస్తున్న మబ్బులకు రక్షించుకోవడానికి రైతులు పట్టాలు కప్పడం,ఎండకొడితే పట్టాలు తీయడమే సరిపోతుందని,కానీ వరిదాన్యం ఎండకపోవడంతో మ్యాచర్ రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.వరిధాన్యం ఎండకపోవడంతో పట్టాల కిరాయి ఎక్కువౌతుందని,ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మ్యాచర్‌తో ప్రమేయం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**మ్యాచర్ వస్తే కొపుగోలు చేయడానికి సిద్ధం : పిఏసిఎస్ చైర్మెన్** సంపెట రాంబాబు రైతులు ఆరబెట్టిన వరిధాన్యం తీసుకునివస్తే వాటిని మ్యాచర్ చూసి,వెంటనే కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు.



## వరి ధానం రాశికి నిప్పంటిచారని ఫిర్యాదు

నెల్లికుదురు,నవంబర్ 23,ప్రభాతవార్త



ఆరుగాలం కష్టించి పంటపండించుకుని తీరా మార్కెట్ తరలించాలని,పండించిన వరిధాన్యంను రాశిగా పోసుకుని ఇంటికి వచ్చాక గుర్తు తెలియని వ్యక్తులు దాన్యం రాశికి నిప్పంటి తనను నష్టపరుచారని మండల కేంద్రానికి చెందిన రైతు అవిరేండ్ల రామచంద్రు స్థానిక పోలీస్ స్టేషన్లో,వ్యవసాయ మండల అధికారికి ఫిర్యాదుచేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ...తనకు ఉన్న పెద్దచెర్వు పారకం ఒంపుకాలువ కింద ఉన్నటువంటి 1.05గుంటల పొలంలో పండించి హర్వెస్టర్‌తో కోసిన దాదాపు 5పుట్లు వరిధాన్యం (దాదాపు 30క్వింటాళ్ళు)ను రాశిగా పోసి జాగ్రత్త పరుచుకుని ఇంటికి వచ్చామన్నారు.మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తలు నాపై కక్ష్యతో కేవలం నావద్ల రాశివరకు నిప్పుపెట్టడంతో వడ్లపై పరిచిన తాటిపత్రిలతోపాటు వడ్లుకాలిపోయి తీవ్ర నష్టం జరిగిందన్నారు.అధికారులు స్పందించి ఈదుస్సెచర్యకు పాల్పడిన దుండగులను గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకుని,తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## విద్యార్థులకు మిషన్ భగీరధ నీరు సరఫరా

అశ్వాపురం,నవంబర్23,ప్రభాతవార్త.



మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మిషన్ భగీరధ త్రాగునీటని ప్రధానో పాధ్యాయుడు ప్రేమ్‌సాగర్ నల్లాలు తి ఎ ి ఎ ప్రారంభించారు.పాఠశాలకు మిషన్ భగీరధ పైపులు కనెక్షన్ ఇచ్చినప్పటికీ,సరియైన ట్యాంక్ సదుపాయం లేకపోవడంతో నీరు వృధాగా పోయేది.మనఊరు-మనబడి కార క్రమంలో భాగంగా మిషన్ భగీరధ నీటికొరకు సంప్ నిర్మాణం చేపట్టి,రెండువేల లీటర్ల సామర్ధ్యంగల ట్యాంకులను ఏర్పాటుచేసి,మోటర్ ద్వారా పంపింగ్ చేసి,నల్లాలద్వారా అందజేయడంతో విద్యార్థుల త్రాగునీటి సౌకర్యం సులువైంది.

# రక్షణ చర్యలు చేపట్టే వరకు పోరాటం

గూడూరు, నవంబర్ 23, (ప్రభాతవార్త)

అటవీ అధికారులు, ఉద్యోగుల ఆత్మరక్షణ కొరకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ జూనియర్ ఫారెస్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాంబునాయక్ డిమాండ్ చేసారు. చంద్రుగొండ ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎఫ్ఆర్వోను హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ప్రస్తుత పరిస్థితిల్లో కత్తిమీది సాములా పని చేస్తున్న అటవీ అధికారులు, ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఎఫ్ఆర్వో అంత్యక్రియలకు హాజరైన ఆయన శ్రీనివాసరావు భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఇక్కడి



విలేకరులతో మాట్లాడుతూ చంద్రుగొండ రెంజ్ పరిధిలో ప్లాంటేషన్ ధ్వంసం చేస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్లిన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు, ఎస్ఓ రామారావులపై పథకం ప్రకారం దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం సర్వే చేస్తున్న అటవీ అధికారులపై భౌతికదాడులకు పూనుకోవడం సరైంది కాదన్నారు. ఇలాంటి పిరికిపంద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీ అధికారులకు ప్రభుత్వం ఆయుధాలు అందజేయాలన్నారు. ఆర్ఎఫ్ఓఆర్ సర్వేలో కేవలం అటవీ ఉద్యోగులు మాత్రమే నలిగిపోతున్నారని, అటవీ సంరక్షణలో అటవీశాఖతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల ఉద్యోగులు భాగస్వాములైననాడే అటవీ సంపదను, పర్యావరణాన్ని కాపాడగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా శాఖ ప్రతినిధులు సత్యం, బాలనాగు, రమేష్, విక్రమ్‌కుమార్ ఉన్నారు.




## రేంజ్ అధికారికి అటవీ ఉద్యోగుల నివాళి

గూడూరు, నవంబర్ 23, (ప్రభాతవార్త)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ ఫారెస్టు రెంజి అధికారి శ్రీనివాస్‌రావు కిరాతక హత్యను గూడూరు అటవీ రేంజ్ సిబ్బంది ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక అటవీ కార్యాలయంలో బుధవారం సమావేశమైన అటవీ అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసారు. రేంజర్ శ్రీనివాసరావు ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. రేంజర్‌ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. గూడూరు అటవీరెంజ్‌లోని డిఆర్ఓలు, సెక్షన్ అధికారులు, ఎఫ్‌బిఓలు, బేస్‌క్యాంపు వర్కర్లు పాల్గొన్నారు.

## దంత సంరక్షణ పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు, నవంబర్ 23, (ప్రభాతవార్త)



గర్భిణీ స్త్రీలకు దంత సంరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించే వాల్ పోస్టర్లను ఆసుపత్రి సేవల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రాములు బుధవారం గూడూరు సిహెచ్‌సిలో ఆవిష్కరించారు. గర్భిణీలుగా ఉన్న మహిళలు ప్రసవం ముందు, తర్వాత దంత సమస్యల గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, అందుకొరకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక దినాలలో గర్భిణీలకు, బాలింతలకు దంత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నోరు, దంత సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ సందర్భంగా సిహెచ్‌సి దంత వైద్యులు భరత్‌రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలను ప్రతి నెల పరీక్షించి ప్రసవం చేసే వైద్యులు కూడా వారికి దంత సంరక్షణ గురించి అవగాహన కలిగించాలని, అవసరమైతే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ వీరన్నతో పాటు పలువురు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేరుశనగలతో శివయ్యకు పూజలు

### కార్తీక మాసానికి వీడ్కోలు పలికిన భక్తులు

గూడూరు, నవంబర్ 23, (ప్రభాతవార్త)



గూడూరులోని సనాతన శివాలయంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న కార్తీకమాసోత్సవ వేడుకలకు భక్తులు వీడ్కోలు పలికారు. ఈమేరకు చివరిరోజైన బుధవారం సాయంత్రం చివరిసారిగా భక్తులు ఆకాశదీపావిష్కరణ జరిపారు. అనంతరం శివలింగాన్ని భక్తులు తీసుకొచ్చిన పది కేజీల వేరుశనగ గింజలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు అభిషేకాలు జరిపి పంచహారతి సమర్పించారు. ఆలయంలో బుధవారం ఉదయం అయ్యప్ప మాలధారణ భక్తులు శివపార్వతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఈనెల 24న (గురువారం) పొలి పాడ్యమిని పురస్కరించుకొని వేకువ జామునే భక్తులు పట్టణ శివారులోని పాకాల వాగులో నదీసా న్నమాచరించి దీపాలు వెలిగిస్తారని, ఆ తర్వాత శివాలయంలో ఆకాశ దీపాన్ని ఉపసంహరించి, లింగేశ్వరుడి దర్శనం చేసుకొని అమ్మవారికి ఒడి బియ్యం నింపే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరు సకాలంలో రావాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

కేసముద్రం, నవంబర్ 23, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో పసుపు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంస్థలో సభ్యులుగా ఉన్న రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ చైర్మన్ నీలం దుర్గేష్, ఆత్మ చైర్మన్ నెహ్రూరెడ్డిలు కోరారు. కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. సంస్థలో ఉన్న 1063 మంది రైతుల ప్రయోజనం కొరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం యొక్క సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో విలేజ్ కేసముద్రం సర్పంచ్ యనమల ప్రభాకర్, ఎంపిటిసి స్వాతిరాహుల్, పిఎసిఎస్ డైరెక్టర్ నాగయ్య, సంస్థ డైరెక్టర్లు వినయ్‌రెడ్డి, గుండు దామోదర్, మాసాడి శ్రీనివాస్, కమటం శ్రీనివాస్, కుమారస్వామి, శాగంటి శ్రీనివాస్, పాశం పుల్లారెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య, మల్లేశం, రామచంద్రు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేసముద్రం విద్యుత్ ఉద్యోగుల గళం

కేసముద్రం, నవంబర్ 23, (ప్రభాతవార్త)

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో కేసముద్రం మండలానికి చెందిన విద్యుత్ ఉద్యోగులు కూడా పాల్గొని తమ నిరసన గళం వినిపించారు. ఎన్‌పిడిసిఎల్ కంపెని బిసిసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ ఐలయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి విద్యుత్ ఉద్యోగులు తరలి వెళ్లారు. ఇందులో మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ప్రస్తుత విద్యుత్ ఉద్యోగి శ్రీరామోజు మహేశ్వరచారి కూడా పాల్గొన్నాడు. తెలంగాణ ఉద్యమకారుడిగా పనిచేసిన మహేశ్వరచారి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం విద్యుత్ సవరణ బిల్లు ఆలోచనను ఉపస ంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఇంకా ఈ కార్యక్రమానికి వెళ్లిన వారిలో భద్రయ్య, బషీర్, అజయ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.




## ఓపెన్ స్కూల్ సేవలను వినియోగించుకోవాలి

కేసముద్రం, నవంబర్ 23, (ప్రభాతవార్త)



మధ్యలో చదువులు మానేసిన వారు, గృహిణులు, వివిధ వృత్తుల వారు దూర విద్య విధానంలో అమలు చేస్తున్న ఓపెన్‌స్కూల్ సేవలు వినియోగించుకోవాలని కోఆర్డినేటర్ కొత్త జగన్మోహన్‌రెడ్డి, సహాయ కోఆర్డినేటర్ బందారు నరేందర్‌లు కోరారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్న పదిలోపు విద్య మానేసిన పదవ తరగతి, ఎస్ఎస్‌సి పాస్ అయినవారు ఇంటర్మీడియట్ విద్యను తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పూర్తి చేయవచ్చని తెలిపారు. మధ్యలో చదువు మానేసిన వారికి ఇదొక వరం లాంటిది అన్నారు. ఓపెన్ స్కూల్‌లో చేరడానికి అపరాధ రుసుముతో ఈనెల 30 వరకు గడువు ఉందని తెలిపారు. వివరాల కోసం కేసముద్రం విలేజ్ హైస్కూల్‌లో సం ప్రదించవచ్చని తెలిపారు.

## కల్వల పాఠశాలలో స్వయం పరిపాలన

కేసముద్రం, నవంబర్ 23, (ప్రభాతవార్త)

మండలంలోని కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మొదలు జిల్లా విద్యాశాఖాధికారి వరకు పాత్రలు పోషించిన 30 మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో బోధించిన తీరు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఆకట్టుకుంది. ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సమ్మెట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుంది

### ఎవరిపై ఆధారపడకుండా స్వయం కృషితో ముందుకు సాగాలి

### రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వయం కృషితో ముందుకు సాగుతూ అనేక విజయాలు సాధించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి దివ్యాంగులకు క్రీడాపోటీలను నిర్వహించారు.

ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి ఆటలాడి వారిలో నూతనోత్సహాన్ని నింపిన అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతి సంవత్సరం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఫించన్లు మంజూరు చేస్తున్నామన్నారు. దివ్యాంగులు జీవితంలో ఆత్మస్థైర్యంతో జీవించే విధంగా ధైర్యాన్ని భగవంతుడు ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోతు బిందు, జిల్లా కలెక్టర్ కె. శశాంక, మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి నర్మద, డిఎస్పీ సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన రైలుపట్టా.. తప్పిన పెనుప్రమాదం





**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు23 ప్రభాతవార్త :** జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో డౌన్‌కు వెళ్లే దారిలో రైలుపట్టా విరిగింది. బుధవారం ఉదయం డౌన్‌లో విధులు నిర్వహిస్తున్న కీ మెన్ శ్యామ్ విరిగిన రైలుపట్టాను గమనించి వెంటనే పై అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన రైల్వే అధికారులు రైళ్లరాకపోకలకు ఎటువంటి అంతరాయం కలుగకుండా మరమ్మతులు చేశారు. పట్టా మరమ్మతులు అనంతరం రైళ్ల రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. పట్టా విరిగి మరమ్మతులు చేయడంతో స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవాల్సిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు పదినిముషాలు ఆలస్యంగా చేరుకుంది. పట్టా విరిగిన విషయాన్ని గమనించి సరైన సమయంలో రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చి పెనుప్రమాదం జరగకుండా చూసిన కీ మెన్ శ్యామ్‌ను రైల్వే అధికారులు, స్థానికులు అభినందించారు.

## విద్యార్థులు చదువుతోపాటు కళలలో ప్రావీణ్యం సంపాదించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** విద్యార్థులు చదువుతోపాటు నటన, నృత్యాలు, సంగీతం మొదలైన కళలో ప్రావీణ్యం సంపాదించాలని అప్పుడే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ్ సాంస్కృతిక పోటీలు తొమ్మిది అంశాలలో నిర్వహించి విజేతలను ఎంపికచేసి రాష్ట్రస్థాయి పోటీలకోసం పంపించారు. ఈసందర్భంగా బుధవారం జరిగిన కళా ఉత్సవ్ ప్రారంభసమావేశానికి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము అధ్యక్షతన జరిగిన సభలో కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు పాటలు, నటన, నృత్యాలు, సంగీతం, గాత్రం, వాద్యసంగీతం మొదలైన కళలలో ప్రావీణ్యం సంపాదించాలని అప్పుడే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని, ఈదిశగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషిచేయాలని సూచించారు. సంగీత, సాహిత్యరంగాల్లో జనగామకు విశిష్ట స్థానం ఉందని, తొమ్మిదిరకాల కళారంగాలలో జరిగే పోటీలలో పాల్గొనేందుకు జిల్లాలోని 12మండలాల నుంచి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. రోజంతా జరిగిన శాస్త్రీయ సంగీతంలో గాత్రం, వాయిద్యాలు, జానపదసంగీతంలో గాత్రం, అభినయం, నృత్యం, శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం, శిల్పం బొమ్మల తయారీ, ఏకపాత్రాభినయం మొదలగు పోటీలలో 83మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లానుంచి ప్రతీ పోటీనుంచి ఒక విద్యార్థి ఒక విద్యార్థిని చొప్పున ఎంపికచేయడం జరిగిందన్నారు. సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ప్రశంసాపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో 30మంది ఉపాధ్యాయులు, న్యాయనిర్ణేతలు, ఇతర బాధ్యతలుగా పోషించగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బి.శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ సారథ్యంలో జి.శ్రీనివాసరావు, రాజేందర్, వీరాంజని, రవికుమార్, పరీక్షల అధికారి అర్జున్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులు ఆటలలో ప్రతిభను కనబర్చాలి

### జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య



**ములుగు టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త** దివ్యాంగులు ఆటలలో ప్రతిభను కనబర్చాలని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా సంక్షేమ మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులకు నిర్వహిస్తున్న క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూనియర్, సీనియర్ స్థాయిల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలానికి ఒకరి చొప్పున దళితబంధు పథకంలో తొమ్మిది మందిని ఎంపిక చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరమణ చారి, దివ్యాంగ సంఘాల నాయకులు పెద్దబోయిన శ్రీనివాస్, మంచోజు చంద్రమౌళి, పొన్నం సంతోష్, మహిళా దివ్యాంగులు కోమల, విఘ్నేశ్వరి పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన వైద్యుల సేవలు ఉన్నతంగా ఉండాలి



### జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, నవంబర్ 23, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన పల్లె దవాఖానలో వైద్యుల సేవలు ఉన్నతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం బిఎఎంఎస్, ఎంఎల్‌హెచ్‌పి మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్‌లకు బ్రిడ్జి కోర్స్ కూమ్యూనిటీ హెల్త్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా పల్లె దవాఖాన వైద్యులకు బిఏఎంఎస్ వైద్యులను నియమాకాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే జిల్లాలో 22 మంది పల్లె దవఖాన వైద్యులను నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎంపికైన వైద్యులను ఉద్దేశించి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, అంకితభావంతో పనిచేయాలని, ప్రజలచేత మన్ననలు పొందాలని ఆయన అన్నారు. ములుగు వెలుగు అటెండెన్స్ యాప్‌లో ప్రతిరోజు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ బ్రిడ్జి కోర్సులో వైద్యులు అన్ని అంశాలపై తర్ఫీదు పొందాలని, వారికి ఏమైనా సందేహాలు ఉంటే ఫ్యాకల్టీ ద్వారా నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న బ్రిడ్జి కోర్స్ ఫ్యాకల్టీ డా. రఘు, ప్రత్యేక వైద్య నిపుణులు గైనకాలజీ డా. బి.వి వంశీకృష్ణ, పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డా. సుజిత్ కుమార్, దంత వైద్య నిపుణులు డా. సునీతలు పల్లె దవాఖాన వైద్యులకు థియరీ అంశాలపైనే కాకుండా ప్రాక్టికల్ అంశాలపై కూడా చక్కగా తర్ఫీదు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

## మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:** పట్టణంలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మిషన్ భగీరథ పనులను సంబంధిత అధికారులతో, పట్టణ మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు ఈ నెల 25 లోగా పూర్తి చేయాలని, పైపులైన్లు పూర్తయిన చోట నీటి సరఫరా ట్రయల్ రన్‌ను నిర్వహించాలని నిర్ధేశించిన విధంగా త్రాగునీరు చివరివరకు అందుతున్నాయా లేదా అని పరిశీలించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రధాన రోడ్లలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గాయత్రి గుట్ట, కంకర బోడు, పత్తిపాక రోడ్డు, బంధం చెరువు వంటి ప్రదేశాల్లో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగించి బీటీ రోడ్లపై పేరుకుపోయిన మట్టిని తొలగించి, అట్లే తుప్పు పట్టిన కరెంటు పోల్స్‌ను కూడా తొలగించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, డీఈ ఉపేందర్, ఈఈ తనేశ్వర్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ శిక్షణ తరగతులతో పూర్వ వైభవం

**మామునూర్ నవంబర్ 23ప్రభాతవార్త:** కార్మికుల కర్షకుల అభ్యున్నతి కొరకే కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖీలా వరంగల్ మండల శాఖ అధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తక్కెల్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులతో పూర్వ వైభవం వస్తుందని కమ్యూనిస్టు పార్టీ నాయకులకు స్థితిగతుల పైన అవగాహన కల్పించేందుకే రాజకీయ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని ఆమన తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు నాయకులకు కార్యకర్తలు తప్పని సరిగా హజరు కావాలని అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ల తో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్క్సిజం దేశ ఆర్దిక వ్యవస్ద పైన పాలకులు ఏవిధంగా విధానాలు అవలంబిస్తూన్నారనే అంశాలపై ఈ శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి. మేకల రవి, మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె బాసూమియా, నాయకులు పనాస ప్రసాద్, గన్నారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.